# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
19-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:179

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## బెంగాల్ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ కనిపించదు!

బైపోల్ లో ఆ పార్టీ గుర్తు ఉండదు

రెండు వర్గాల మధ్య వివాదమే కారణం

ఎన్నికల సంఘం కీలక ఆదేశం

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** జాతీయస్థాయిలోనే ఒక వెలుగు వెలిగింది తృణమూల్ కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ నుంచి వేరుపడి.. బెంగాల్లో వామపక్షాల కోటను కూకటి వేళ్ళతో పెకిలించింది మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ.

మిగతా 2లో

## ఆ భూములు జూనియర్ ఎన్టీఆర్ కొన్నారా?




గత ప్రభుత్వ హయాంలో 22a నిషేధిత భూముల భారీగా విక్రయాలు

150 ఎకరాలు కొనుగోలు చేసిన తారక్

శాసనసభలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సంచలనం!

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సంధించిన భూ అస్త్రం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. అప్పట్లో ధరణి పోర్టల్, 22 ఏ నిషేధిత జాబితా భూముల పక్కదారి, నిబంధనలకు విరుద్ధంగా పత్రాలు తయారుచేసి అప్పటి అగ్రనేతల కుటుంబ సభ్యులు భారీగా భూదోపిడికి పాల్పడ్డారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

2లో




3లో

## ఎమ్మెల్సీ నగారా!

తెలంగాణలో రెండు పట్టభద్రుల స్థానాల ఎన్నికలకు సన్నాహాలు

సరికొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్

ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్ లో దరఖాస్తుల సమర్పణకు అవకాశం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో ఎన్నికల నగారా మోగింది. రెండు పట్టబద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికల కసరత్తు అధికారికంగా

## తెలంగాణలో జనసేన!

మొన్న హైదరాబాద్.. నిన్న ఖమ్మంలో..

చాప కింద నీరులా పార్టీ విస్తరణ

కార్పొరేషన్ ఎన్నికలపై గురి..

సార్వత్రిక ఎన్నికలే టార్గెట్



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో జనసేన దూకుడు పెంచుతోంది. ఖమ్మంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టింది. దాదాపు 5వేల మందితో సాగింది ఈ ర్యాలీ. ప్రధానంగా వచ్చే ఎన్నికల నాటికి బలమైన శక్తిగా ఆవిర్భవించాలని భావిస్తోంది. నిర్దిష్టమైన ఓటు బ్యాంకును పొందాలని ఆలోచన చేస్తోంది.

## కాంగ్రెస్ ఇంచార్జ్ ఎవరు?!

స్టడీ టూర్ కు మీనాక్షి నటరాజన్

పది నెలలపాటు విదేశాల్లోనే..

ముకుల్ వాస్నిక్ వైపు అధిష్టానం మొగ్గు

రేసులో మాణిక్ రావు ఠాక్రే సైతం..





క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి ఖాళీ అయింది. పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా ఉన్న మీనాక్షి నటరాజన్ విదేశాలకు వెళ్ళనున్నారు. స్టడీ టూర్ నిమిత్తం లండన్ వెళ్తున్నారు. రాబోయే పది నెలలపాటు ఆమె అందుబాటులో ఉండరు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మార్పు అనివార్యంగా మారింది. ఆ స్థానాన్ని భర్తీ చేయడం ఏఐసీసీకి అత్యవసరంగా మారింది.

ఇప్పటికే పార్టీలో అంతర్గత విభేదాలు, పార్టీ– ప్రభుత్వం మధ్య సమన్వయ లోపం నిత్యం కనిపిస్తూనే ఉంది. దానిని భర్తీ చేసే పవర్ఫుల్ నేత నియామకం జరపాల్సిన అవసరం ఉంది.

3లో



## అనిల్ కుమార్ యాదవ్ కు నో ఛాన్స్!

నెల్లూరు సిటీ బాధ్యతలు ఇచ్చేందుకు జగన్ ససేమిరా..

ఇప్పటికే అక్కడ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి..

వైసీపీలో పోటీ చేసేందుకు మాజీ మంత్రికి అవకాశం లేనట్టే..

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలామంది ఫైర్ బ్రాండ్లు ఉండేవారు. అయితే వారు రాజకీయ వ్యక్తిగత

2లో

## దానం నాగేందర్‌కు హైకోర్టులో షాక్..

ఎమ్మెల్యేగా అనర్హత వేటు!

2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత వర్తింపు

స్పీకర్ నిర్ణయాన్ని తప్పుబట్టిన ధర్మాసనం

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం

కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ

ఏలేటి, కౌశిక్‌రెడ్డి వేర్వేరు పిటిషన్లు

ఖైరతాబాద్ స్థానం ఖాళీగా అయినట్లు స్పష్టీకరణ



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మార్పు వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు



## కవిత దూకుడు!

తెలంగాణలో వేగం పెంచాలని నిర్ణయం

సోషల్ మీడియా మరింత బలోపేతం

ఆకాష్ కొల్లూరుకు బాధ్యతలు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో రాజకీయ దూకుడు పెంచాలని నిర్ణయించుకున్నారు కల్వకుంట్ల కవిత. పార్టీని ప్రజాక్షేత్రంలో తీసుకెళ్లేందుకు గట్టి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అందులో భాగంగా పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని మరింత విస్తరించాలని భావిస్తున్నారు. డిజిటల్ మీడియాతో పాటు సోషల్ మీడియా బాధ్యతలను ఆకాష్ కొల్లూరు కు అప్పగించారు. జర్నలిజం విభాగంలో పేరు మోసిన సంస్థల్లో పనిచేశారు

3లో

## బిజెపిలోకి మల్లారెడ్డి ఫ్యామిలీ!

రాజకీయంగా దూకుడు పెంచుతున్న కోడలు ప్రీతి రెడ్డి

జాతీయ భావజాలం ప్రతిబింబించేలా కార్యక్రమాలు

కమలం పార్టీ వైపు అడుగులు వేస్తున్నట్లు సంకేతాలు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతారన్న ప్రచారం బలంగా నడుస్తోంది. ఆమె మేడ్చల్, మల్కాజిగిరి పరిధిలో రాజకీయంగా మరింత యాక్టివ్ అవుతున్నారు. సొంత వర్గంతో ప్రత్యేక పర్యటనలు, జాతీయ భావజాలం ప్రతిబింబించేలా విద్యాసంస్థల్లో



# కవిత దూకుడు!

ఆకాష్ కొల్లూరు. ఇటీవల తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఇప్పుడు ఆయనకు టిఆర్ఎస్ సోషల్ మీడియా బాధ్యతలను కట్టబెట్టారు కవిత. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా ద్వారా ఎండగట్టేందుకు సిద్ధపడుతున్నారు.

**బలమైన జిల్లాలపై ఫోకస్..**

తెలంగాణలో బలమైన జిల్లాలపై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలనుకుంటున్నారు కవిత. తెలంగాణ సెంటిమెంట్ ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఒకలా.. ప్రభుత్వ వైఫల్యాలు, ఇతరత్రా అంశాలు పనిచేసే జిల్లాల్లో మరోలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఇతర పార్టీలకు చెందిన పేరు మోసిన నాయకులు టిఆర్ఎస్ లో చేరకపోవడం చాలా పెద్ద లోటు. అయినా సరే క్షేత్రస్థాయిలో రాజకీయాలు చేసేందుకు కవిత సిద్ధపడుతున్నారు. సుదీర్ఘ రాజకీయ ప్రయోజనాల కోసం.. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి అయి తీరుతానని ఆమె గంటాపథంగా చెబుతున్నారు. ఇందుకుగాను సుదీర్ఘ వ్యూహాలను రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే సోషల్ మీడియాను మరింత బలోపేతం చేస్తున్నారు. త్వరలో ఆమె వ్యూహకర్తలను నియమించుకునే అవకాశం ఉంది. బలమైన ప్రజా పోరాటాలకు కూడా ఆమె వ్యూహరచన చేస్తున్నారు.

**అంచనాలకు భిన్నంగా..**

కవిత పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత భారీగా చేరికలు ఉంటాయని అంతా అంచనా వేశారు. కానీ ఇంతవరకు పెద్ద స్థాయి నాయకుడు ఆ పార్టీలో చేరలేదు. భారత రాష్ట్ర సమితి నాయకత్వం కవిత పార్టీ విషయంలో ముందుగానే జాగ్రత్త పడింది. పార్టీ శ్రేణులు అటువైపు వెళ్ళకుండా కట్టడి చేయగలిగింది. అటు కాంగ్రెస్ అధికారంలో ఉంది కనుక ఆ పార్టీ నాయకులు ఇటువైపు వచ్చే అవకాశం లేదు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. వచ్చే ఎన్నికల్లో గెలుస్తామన్న బలమైన సంకల్పం ఆ పార్టీలో ఉంది. అయితే తెలుగుదేశం పార్టీలో మిగిలిన నేతల కోసం కవిత ప్రయత్నాలు చేశారు. కానీ అవి ఏవి వర్కౌట్ కాలేదు. అందుకే క్షేత్రస్థాయిలో తెలంగాణ సమాజంలో బలం పెంచుకోవాలన్న ఆలోచనలో కవిత ఉన్నారు. అందుకే పార్టీకి అవసరమైన అన్ని రకాల వనరులను సమకూర్చుకుంటున్నారు.

# తెలంగాణలో జనసేన!

ముఖ్యంగా ఏపీ సరిహద్దు జిల్లాలపై జనసేన ప్రభావం అధికంగా కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి ఒంటరిగానే ముందుకు వెళ్లాలని చూస్తోంది. బిజెపి పిలిస్తే జతకట్టేందుకు కూడా జనసేన సిద్ధపడుతోంది. ఏపీలో బిజెపితో జనసేన జత కట్టిన సంగతి తెలిసిందే. తెలుగుదేశం పార్టీని కలుపుకొని సూపర్ విక్టరీని సాధించింది. కానీ తెలంగాణలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది.

**అంతా వ్యూహం ప్రకారం..**

జనసేన ఒక వ్యూహం ప్రకారం ముందుకు వెళ్తోంది తెలంగాణలో. మొన్న ఆ మధ్యన హైదరాబాదులో కార్యాలయాన్ని కూడా ప్రారంభించింది. ముందుగా మున్సిపల్ ఎన్నికలను టార్గెట్ చేసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల తో పాటు ప్రధాన నగరాల్లో ఎన్నికలు జరగనున్నాయి. వాటిలో ప్రభావం చూపిస్తే చాలు.. వచ్చే ఎన్నికల నాటికి నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం ఉన్నట్లు జనసేన నాయకత్వం అంచనా వేస్తోంది. పెద్ద పెద్ద నాయకులను పార్టీలో చేర్చుకోవడం కంటే.. విద్యాధికులను, సమాజ సేవకులను పార్టీలోకి రప్పించేందుకు ఆలోచన చేస్తోంది. అటువంటి వారికి కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేట్ టికెట్లు ఇచ్చి.. కనీస స్థాయిలో గెలుపు అవకాశాలను పదిలపరుచుకోవాలని చూస్తోంది.

**ఏపీ ప్రభావంతో..**

ప్రస్తుతం ఏపీలో అధికారంలో ఉంది జనసేన. పవన్ కళ్యాణ్ ఒక బాధ్యతగా వ్యవహరించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రజల్లో మంచి పేరు కూడా తెచ్చుకున్నారు. ఆ ప్రభావం తెలంగాణ పై కూడా ఇప్పుడు పడుతుంది. దీనికి తోడు సినీ అభిమానం ఉంటుంది. పెద్ద ఎత్తున ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. మెగా అభిమానులు తెలంగాణలో అధికం. అందుకే దూకుడుగా రాజకీయాలు చేయడం కంటే.. చాప కింద నీరులా తెలంగాణలో విస్తరించాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ఇప్పటికే హైదరాబాదులో పార్టీ కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పుడు ఖమ్మం, వరంగల్, నల్గొండ లాంటి జిల్లాల్లో కూడా ఊపందుకుంటున్నాయి. కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన ఉనికి చాటుకుంటే.. ఒకటి రెండు చోట్ల ప్రభావం చూపితే దాని ఎఫెక్ట్ కచ్చితంగా సార్వత్రిక ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలపై పడుతుంది. పవన్ ఆలోచన కూడా అదే. 2014 నుంచి ప్రయత్నాలు ప్రారంభిస్తే 2024 కు సక్సెస్ అందుకున్నారు. అందుకే ఏపీ ఫార్ములాను తెలంగాణలో అనుసరిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# ఆ భూములు జూనియర్ ఎన్టీఆర్ కొన్నారా?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సంధించిన భూ అస్త్రం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. అప్పట్లో ధరణి పోర్టల్, 22 ఏ నిషేధిత జాబితా భూముల పక్కదారి, నిబంధనలకు విరుద్ధంగా పత్రాలు తయారుచేసి అప్పటి అగ్రనేతల కుటుంబ సభ్యులు భారీగా భూదోపిడికి పాల్పడ్డారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కేవలం వారు మాత్రమే కాదు సినీ సెలబ్రిటీలకు సైతం తప్పుడు దృవపత్రాలతో భారీగా భూములు విక్రయించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



**జూనియర్ ఎన్టీఆర్ పేరు..**

తెలంగాణలో జూనియర్ ఎన్టీఆర్ వివాదాస్పద భూములు కొన్నారా? గత ప్రభుత్వ హయాంలో బోగస్ పత్రాలు సృష్టించి ఆయనకు కొందరు విక్రయించారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ విషయంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. తెలంగాణ శాసనసభలో 22 ఏ నిషేధిత జాబితా భూముల స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో కోర్టు స్టే ఆర్డర్లు అమలులో ఉన్నప్పటికీ రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి.. సంగారెడ్డి జిల్లా పరిధిలోని ఏదుల నాగులపల్లి సర్వే నంబర్లు 134, 135లలో దాదాపు 150 ఎకరాల ప్రభుత్వ భూమికి బోగస్ పత్రాలు సృష్టించారని నవీన్ యాదవ్ ఆరోపించారు. ఈ వివాదాస్పద భూమిని జూనియర్ ఎన్టీఆర్కు కట్టబెట్టారు అనేది ఆయన బయట పెట్టిన విషయం. దీనిపై సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .

**స్పష్టమైన సమాచారంతోనే..**

అయితే నవీన్ యాదవ్ ఈ ప్రకటన చేయడం వెనుక వాస్తవం ఉండవచ్చు. సమగ్రంగా విషయం తెలిసి ఈ విషయాన్ని ప్రస్తావించవచ్చు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ కు హైదరాబాద్ నగరంలో, ముఖ్యంగా జూబ్లీహిల్స్, ఫిలింనగర్ పరిసరాల్లో సినీ ప్రముఖులతో దశాబ్దాలుగా అనుబంధం ఉంది. సినీ రంగంలోని పలు ల్యాండ్, ఆస్తి వివాదాలను సెటిల్మెంట్ చేసిన రికార్డు ఆయన సొంతం. హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలో భూముల కొనుగోళ్లు, లావాదేవీల లోగుట్టు తెలిసిన కుటుంబం కావడంతోనే.. జూనియర్ ఎన్టీఆర్ కొనుగోలు వ్యవహారంలో జరిగిన మోసం గురించి ఖచ్చితమైన సమాచారం ఉండి ఉంటుంది. ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోనే తప్పుడు డాక్యుమెంట్లతో మోసం చేశారంటే.. తెర వెనుక మాఫియా ఏ స్థాయిలో చక్రం తిప్పిందో అర్థం చేసుకోవచ్చు.

**ఇతర సినీ ప్రముఖులు సైతం..**

హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో.. ఒక్క జూనియర్ ఎన్టీఆర్ మాత్రమే కాదు. పలువురు సినీ ప్రముఖుల సైతం బాధితుల జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ శివారు ప్రాంతాలైన శంకరపల్లి, ఏదుల నాగులపల్లి, మొకిల, గండిపేట వంటి ప్రైమ్ లొకేషన్ లో ఫామ్ హౌస్ లు,విల్లాలు, భారీ ల్యాండ్ పార్సిల్ కోసం టాలీవుడ్ ప్రముఖులు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టారు. గత పాలనలో అమల్లోకి వచ్చిన ధరణి పోర్టల్ లోపాలు, సెక్షన్ 22 ఏ నిషేధిత జాబితాలో నిబంధనలకు విరుద్ధంగా చేర్పులు మార్పులు జరిగాయన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ, అసైన్డ్ భూములను సైతం ప్రైవేటు వ్యక్తుల పేరుతో రికార్డులు మార్చి, బడా సెలబ్రెటీలకు అంటగట్టిన ఘటనలు మరిన్ని ఉండే అవకాశం ఉంది.

# బిజెపిలోకి మల్లారెడ్డి ఫ్యామిలీ!

కార్యక్రమాలు, బిజెపి అగ్రనేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ తన రాజకీయ ప్రాబల్యాన్ని పెంచుకునే పనిలో ఉన్నారు. గులాబీ పార్టీలో ఊహాగానాలు, స్థానిక నేతలతో ఉన్న విభేదాల నడుమ ఆమె బిజెపి వైపు చూస్తున్నారన్న బలమైన సంకేతాలు వినిపిస్తున్నాయి. త్వరలో ఆమె కమలం గూటికి చేరడం ఖాయం అనే ప్రచారం జోరుగా సాగుతోంది.

**బిజెపిలో మారనున్న సమీకరణలు..**

బలమైన రాజకీయ నేపథ్యం నుంచి రావడంతో ప్రీతి రెడ్డి బిజెపిలో చేరితే పెద్దపీట వేసే అవకాశం ఉంది. అదే సమయంలో బిజెపిలో కొన్ని రాజకీయ చిక్కులు ఉత్పన్నమయ్యే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. మల్కాజిగిరి లోక్సభ స్థానం నుంచి ప్రస్తుతం ఈటెల రాజేందర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒకవేళ మల్లారెడ్డి కుటుంబం తన పొలిటికల్ ఫ్యూచర్ కోసం బిజెపి బాటపడితే ఈటెల రాజేందర్ పరిస్థితి ఏంటి అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. గతంలో హుజూరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహించారు ఈటల. మళ్లీ ఆయన పాత నియోజకవర్గానికి పరిమితం అవుతారా? మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి మరోసారి బరిలోకి దిగుతారా? అనేది చూడాలి.

**అంతు పట్టని వ్యూహం..**

మల్లారెడ్డి కుటుంబ వ్యూహం అంతు పట్టడం లేదు. ఆ కుటుంబ అంతరంగం బయటపడడం లేదు. మల్లారెడ్డి చూస్తుంటే గులాబీ పార్టీలో నమ్మకంగా ఉంటానని సంకేతాలు పంపుతున్నారు. కోడలు ప్రీతి రెడ్డి మాత్రం బిజెపికి దగ్గరవుతున్నారు. గులాబీ పార్టీలో కొనసాగితే గెలుపు అవకాశాలు ఏమాత్రం ఉంటాయనే దానిపై మల్లారెడ్డి ఫ్యామిలీలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీ అధికారంలో లేకపోవడం, గులాబీ క్యాడర్లో నిస్తేజం ఆవహించడంతో.. గులాబీ పార్టీ టికెట్ ఖాయం అయినా గెలుపు అవకాశాలు తక్కువేనని వారు భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ప్రాంతీయ పార్టీలకంటే జాతీయస్థాయిలో బలంగా ఉన్న బిజెపిని ఎంచుకోవడమే తమ రాజకీయ,, వ్యాపార ప్రయోజనాలకు రక్షణగా ఉంటుందని వ్యూహంతోనే కోడలు ప్రీతి రెడ్డిని బిజెపి వైపు నడిపిస్తున్నట్లు మల్లారెడ్డి పై అనుమానాలు ఉన్నాయి.

**ఎన్నికల ముంగిట అంతా..**

మల్లారెడ్డి ఫ్యామిలీ బీజేపీ గూటికి చేరితే రాజకీయ పరిణామాలు శరవేగంగా మారే అవకాశం ఉంది. మేడ్చల్- మల్కాజిగిరి ప్రాంతంలోని గులాబీ, కమలం పార్టీల సమీకరణలను తలకిందులు చేసేలా ఉండనుంది మల్లారెడ్డి నిర్ణయం. అయితే ఇప్పటికిప్పుడు కాకుండా ఎన్నికల ముంగిట మొత్తం ఫ్యామిలీ బిజెపి బాట పట్టి అవకాశం ఉన్నట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక రకమైన ప్రచారం నడుస్తోంది. ముందుగా కోడలు ప్రీతి రెడ్డి బిజెపిలో అడుగు పెడతారు. క్రమేపి ఇతర కుటుంబ సభ్యులు అనుసరిస్తారని పొలిటికల్ విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు. చూడాలి చివరకు ఏం జరుగుతుందో.

# సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం.....

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం**

**భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్**

**కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య**

**కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ**

సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని కేసీఆర్ కుటుంబంతో సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ఈ డ్రామాలకు తెరలేపిందని, కేసీఆర్‌తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు.

# బెంగాల్ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ కనిపించదు!

ఏ స్థాయిలో దూసుకు వచ్చిందో.. అదే స్థాయిలో ఇప్పుడు సంక్షోభంలో కూరుకుపోయింది. దశాబ్దాల చరిత్ర కలిగిన అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ కనీసం ఇప్పుడు ఉనికి చాటుకోలేని స్థితిలోకి మారింది. పార్టీలో ఏర్పడిన అంతర్గత చీలిక, ఆధిపత్య పోరు కారణంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పేరుగానీ.. దాని అధికార చిహ్నమైన జంట పువ్వులు - గడ్డి గుర్తును గానీ ప్రస్తుతం ఏ వర్గం కూడా వాడుకోవడానికి వీల్లేదు అంటూ కేంద్ర ఎన్నికల సంఘం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దీంతో త్వరలో జరగనున్న నందిగ్రామ్, రేజీ నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ అసలు గుర్తు లేకుండానే పోటీ చేయాల్సిన అనివార్య పరిస్థితి.

**రెండు వర్గాల మధ్య అధిపత్యం.**

ఈ అతిపెద్ద వివాదం వెనుక పార్టీ సీనియర్ నేత, శాసనసభ ప్రతిపక్ష నేత రీతబ్రత బెనర్జీ వర్గానికి, పార్టీ వ్యవస్థాపకురాలు మమతా బెనర్జీ వర్గానికి మధ్య నడుస్తున్న సుదీర్ఘ ఆధిపత్య పోరే కారణం. మమతా బెనర్జీ నేతృత్వంలోని జాతీయ వర్కింగ్ కమిటీ కాలపరిమితి 2025 ఫిబ్రవరితో ముగిసిపోయిందని.. కాబట్టి ఆ తర్వాత తీసుకున్న నిర్ణయాలు, నియామకాలు చల్లవంటూ రితబ్రత బెనర్జీ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇరు వర్గాలు తామే అసలైన తృణమూల్ కాంగ్రెస్ అని పేర్కొంటూ ఉప ఎన్నికలకు సంబంధించి ఫారం ఏ, ఫారం బిలను రిటర్నింగ్ అధికారులకు దాఖలు చేయడంతో వివాదం ముదిరింది.

**విచారణకు సమయం లేకపోవడంతో..**

ఈ మొత్తం విభాగం పై ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. విచారణ చేపడుతోంది. అయితే ఉప ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో పూర్తిస్థాయి విచారణకు తగిన సమయం లేదని భావించింది. గతంలో మహారాష్ట్రలో శివసేన, బీహార్ లో ఎల్జేపి వివాదాల్లో అనుసరించిన ప్రామాణిక విధానాన్నే ఇక్కడ కూడా వర్తింపజేసింది. 1968 నాటి ఎలక్షన్స్ సింబల్స్ ఆర్డర్లోని పారా 15 కింద తుది తీర్పు వచ్చేవరకు.. అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ అనే పేరును, ఆ పార్టీ గుర్తును తాత్కాలికంగా స్తంభింప చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో 1998లో పార్టీ స్థాపించిన నాటి నుంచి బెంగాల్ ఎన్నికల ఈవీఎంలపై నిరంతరం కనిపించిన తృణమూల్ కాంగ్రెస్ పేరు, గుర్తు తొలిసారిగా కనిపించకుండా పోతున్నాయి. ఆ రెండు వర్గాలు అందుబాటులో ఉన్న ఉచిత గుర్తుల్లోంచి మూడేసి చొప్పున ఎంపిక చేసుకుని సమర్పించాలని ఈసీ ఆదేశించింది.

# అనిల్ కుమార్ యాదవ్ కు నో ఛాన్స్!

విమర్శలకే పరిమితం అయ్యేవారు.. వారితో పార్టీకి లాభం కంటే నష్టం అధికమన్న అభిప్రాయం ఉంది. అటువంటి వారి విషయంలో జగన్ పునరాలోచన చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ విషయంలో జగన్ ఒక ఖచ్చితమైన అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. అందుకే ఆయనకు పార్టీలో ఏ బాధ్యతలు అప్పగించలేదని తెలుస్తోంది. ముఖ్యంగా నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గాన్ని కోరుకుంటున్నారు అనిల్ కుమార్ యాదవ్. కానీ అక్కడ ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని ఇప్పటికే సిద్ధం చేశారు జగన్.

**స్థానిక ఎన్నికల నేపథ్యంలో..**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకుని.. నెల్లూరు సిటీ నియోజకవర్గ బాధ్యతలు ఆశిస్తున్నారు అనిల్ కుమార్ యాదవ్. కానీ అధినేత జగన్మోహన్ రెడ్డి నుంచి సానుకూలత రాలేదు. అందుకే ఇప్పుడు అధినేత జగన్ దృష్టిని ఆకర్షించేందుకు.. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి దంపతులను టార్గెట్ చేసుకుంటూ విమర్శలు చేస్తున్నారు అనిల్ కుమార్ యాదవ్. కేవలం జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పడేందుకు.. మళ్లీ నెల్లూరు జిల్లాలో పట్టు పెంచుకునేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు పెద్దగా వర్కౌట్ కావడం లేదని తెలుస్తోంది.

**జగన్ కు సన్నిహితుడు...**

ప్రస్తుతం నెల్లూరు సిటీ వైసీపీ ఇన్చార్జిగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఆయన జగన్మోహన్ రెడ్డికి అత్యంత విశ్వసనీయుడు. ఆర్థికంగా, సామాజిక వర్గపరంగా బలమైన నేత. ఆయనను పక్కన పెట్టి మళ్ళీ అనిల్ కుమార్ యాదవ్ కు బాధ్యతలు అప్పగించే ఛాన్సే లేదన్నది వైసీపీ వర్గాల మాట. ప్రస్తుతం అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు వస్తున్నారు. కేవలం ప్రెస్ మీట్లకు మాత్రమే పరిమితం అవుతున్నారు. పార్టీ కార్యక్రమాలకు మాత్రం హాజరు కావడం లేదు.



**శత్రు వర్గం అధికం..**

ప్రస్తుతం అనిల్ కుమార్ యాదవ్ కు నెల్లూరు జిల్లాలో శత్రువర్గం అధికం. ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు కేవలం జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని సమర్థిస్తూ.. రెడ్డి సామాజిక వర్గం నేతల విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారు అనిల్ కుమార్ యాదవ్. బీసీ కార్డును వాడుకొని రాజకీయంగా ఉన్నత పదవులు పొందారు అనిల్ కుమార్ యాదవ్. మరోసారి ఆయనకు చాన్స్ ఇస్తే తమ అవకాశాలకు గండి పడతాయి అన్న ఆందోళన రెడ్డి సామాజిక వర్గం నేతల్లో ఉంది. అందుకే ఆ సామాజిక వర్గం నేతలంతా జగన్మోహన్ రెడ్డి పై. మరోసారి ఆయనకు అవకాశం ఇస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు.

# కాంగ్రెస్ ఇంచార్జ్ ఎవరు?!

(మొదటి పేజీ తరువాయి)

సీనియర్ నేత కావడంతో.. మీనాక్షి నటరాజన్ స్థానంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ దళిత నేత ముకుల్ వాస్నిక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన సీనియర్ నేత. ఆపై వివాద రహితుడు అనే పేరు ఉంది. గ్రూపు రాజకీయాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోయే ట్రబుల్ షూటర్ గా పేరు ఉంది. తెలంగాణ లాంటి సంక్లిష్టమైన రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీలోని పాత కాంగ్రెస్ సీనియర్ నాయకులకు మధ్య నడుస్తున్న సమన్వయ సమరాన్ని.. సమర్థవంతంగా నిర్వహించగలరని ఆలోచనతో హై కమాండ్ ముకుల్ వాస్నిక్ పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

**పదవి కత్తి మీద సాము..**

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ పదవి అంటే పార్టీలో ఒక రకమైన అభిప్రాయం ఉంది. ఇన్చార్జి పదవి అంటే కత్తి మీద సాము. ప్రభుత్వ పాలన వేగవంతంగా సాగుతున్న సమయంలో.. పార్టీ క్యాడర్ ఆకాంక్షలను నెరవేర్చడం ఇన్చార్జ్ కు సవాల్ గా మారింది. కుంతియా మొదలుకొని మాణిక్కం ఠాగూర్, మాణిక్ రావు ఠాక్రే, దీపా దాస్ మున్షి, మీనాక్షి నటరాజన్ వరకు ఎవరు ఈ స్థానంలో ఎక్కువకాలం ప్రశాంతంగా పనిచేయలేకపోయారు. అధిష్టానం ఆదేశాలకు, స్థానిక సీనియర్ల అసంతృప్తికి మధ్య నిత్యం నలిగి పోవాల్సి రావడం ఈ పదవికి ఉన్న అతిపెద్ద శాపం.

**ప్రతిసారి ప్రయోగమే..**

తెలంగాణలో ఏ నేత కూడా స్వచ్ఛందంగా ఇన్చార్జి పదవి తీసుకునేందుకు సిద్ధంగా లేరు. అందుకే ఏఐసీసీ ప్రతిసారి ప్రయోగం చేస్తోంది. నేతలపై ఒత్తిడి తెచ్చి ఇంచార్జ్ పదవిలో కూర్చోబెడుతోంది. ముకుల్ వాస్నిక్ వంటి సీనియర్ నేతకు అప్పగిస్తారా? లేకుంటే అనుభవం ఉన్న మాణిక్ రావు ఠాక్రేకు మళ్లీ నియమిస్తారా అన్నది కొద్ది రోజుల్లో తేలనుంది. ఎవరు వచ్చినా గాంధీభవన్లోని గ్రూపు రాజకీయాల్లో జోరును తట్టుకొని.. పార్టీని సిద్ధం చేయడమే లక్ష్యంగా ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.




## దానం నాగేందర్‌కు హైకోర్టులో షాక్..

(మొదటి పేజీ తరువాయి)

వెలువరించింది. ఆయనపై అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టింది. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23 నుంచే ఎమ్మెల్యేగా అనర్హుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. దానం నాగేందర్ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో ఆయనపై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనలను ఆయన ఉల్లంఘించారని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన ఆధారాలను స్పీకర్‌కు సమర్పించినప్పటికీ.. సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రైబ్యునల్ 2026 మార్చి 11న పిటిషన్లను తిరస్కరించిందని పేర్కొన్నారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం చీఫ్ జస్టిస్ ధర్మాసనం స్పీకర్ నిర్ణయంపై కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టు తాజా తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన విషయాన్ని స్పీకర్, ఎన్నికల కమిషన్‌కు తెలియజేయాల్సి ఉంటుంది. దానం నాగేందర్ అనర్హతపై హైకోర్టు తీర్పును తొలుత సెప్టెంబర్ 16న వెలువరించాల్సి ఉండగా.. శుక్రవారానికి వాయిదా వేసిన విషయం తెలిసిందే.

# ఎమ్మెల్సీ నగరా!




(మొదటి పేజీ తరువాయి)

మొదలైంది. మహబూబ్ నగర్- రంగారెడ్డి- హైదరాబాద్... వరంగల్-ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల పదవీకాలం మార్చి 2027 తో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆరు నెలల ముందే ఎన్నికల సన్నాహాలను ప్రారంభించింది. సరికొత్త ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన అధికారిక షెడ్యూల్ ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం విడుదల చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 28న ఓటర్ల నమోదుకు సంబంధించిన పబ్లిక్ నోటీస్ జారీ కానుంది.

**కొత్త ఓటరు జాబితా..**

ఆ రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ల పదవీకాలం ముగియనుంది. దీంతో కొత్తవారి ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు మొదలుపెట్టింది. సాధారణంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎప్పటికప్పుడు కొత్త ఓటర్ల జాబితా తయారు చేయడం ఆనవాయితీ. అందుకే ఇప్పుడు షెడ్యూల్ ప్రకటించింది. అర్హులైన అభ్యర్థులు నవంబర్ 6 వరకు వారం 18 ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవడానికి తుది గడువు విధించారు. అందిన దరఖాస్తులు పరిశీలించి.. నవంబరు 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఆ ముసాయిదాపై అభ్యంతరాలు, క్లైములు దాఖలు చేసేందుకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు అవకాశం కల్పించారు. వాటన్నింటినీ డిసెంబర్ 25 నాటికి క్షేత్రస్థాయిలో పరిష్కరించి.. డిసెంబర్ 30న పూర్తిస్థాయి తుది వాటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

**ఫారం 18 సమర్పించాల్సిందే..**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి పాత ఓటర్ల జాబితా పూర్తిగా రద్దు అవుతుంది. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న పాత ఓటర్లు కూడా తప్పనిసరిగా కొత్తగా ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని ఈసీ స్పష్టం చేసింది. 2026 నవంబర్ 1 నాటికి కనీసం మూడేళ్ల ముందే గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం, బోర్డు నుంచి డిగ్రీ ఉత్తీర్ణత సాధించి.. సంబంధిత నియోజకవర్గాల్లో సాధారణ నివాసిగా ఉన్నవారే ఓటు నమోదుకు అర్హులు. పట్టభద్రులు, ఆఫ్లైన్ విధానాల్లో దరఖాస్తులను సమర్పించవచ్చు. సీఈఓ తెలంగాణ అధికారిక వెబ్సైట్ ఎవశోవశ్రీఖఅస్త్రుఖు.అఱష.ఱఅ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకునే సౌలభ్యం ఉంది. ఆఫ్లైన్లో దరఖాస్తు చేయాలనుకునేవారు సంబంధిత ఈఆర్వో, ఏఈఆర్వో లేదా నియమిత తహసిల్దార్ కార్యాలయాల్లో నేరుగా కూడా సమర్పించుకోవచ్చు.



## కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా గంధం రాజు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్**



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజు పుట్టినరోజు వేడుకలు కేపీహెచ్‌బీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ గంధం రాజు తో కలిసి కేక్ కట్ చేసి, పూలమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. గంధం రాజు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తోందని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని గంధం రాజు ని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిరంతర పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని గంధం రాజు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పాపిరెడ్డి నగర్ లోని వినాయక మండపాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోగల పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 18బి బ్లాక్ లోని కె.వెంకటరెడ్డి స్థానికులతో కలిసి ఏర్పాటు చేసిన వినాయక మండపానికి వెంకటేశ్వర నగర్ (కూకట్ పల్లి) డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డినీ, ఇతర నాయకులను సదరు వినాయక మండప నిర్వాహకుడు వెంకట్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ దేవ దేవుడు మహా విఘ్నేశ్వర స్వామి వారినీ ప్రతీ ఒక్కరినే ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వావిళ్ల బగ్గయ్య, మాయ బాలనర్సయ్య, డాకురి అక్కిరెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, పద్మరాజు చారి, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అనిల్, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కాంత్, ప్రతాప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, రాజు చారి, కృష్ణా రెడ్డి, మహిపాల్ రెడ్డి,రవి, ఇతర నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

## గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో 150 మంది బాలబాలికలచే సరస్వతి పూజ

**విద్యార్థిని, విద్యార్థులు విధిగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి**

**రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి దగ్గర బాల బాలికలచే సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది బాలబాలికలు పాల్గొని సరస్వతి పూజను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ సరస్వతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, అభివృద్ధిలకు రావాలని వినాయకుడు ఆశీస్సులు చిన్నారులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు. అదేవిధంగా పూజలో పాల్గొన్న భక్తులకు గణపతి దేవుడు ఆశీస్సులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంచంద్రరావు, లక్ష్మీనారాయణ, చంగల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాస్ రావు, యూత్ కమిటీ సభ్యులు నందు, అశ్విత్, భార్గవ్, రోహిత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ లో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**దేశ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి చేస్తున్న సేవలు మరువలేనివి**

**బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్**



**బాలానగర్, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ దేశానికి మరింతకాలం సేవలందించాలని ఆకాంక్షిస్తూ ఫతేనగర్ డివిజన్‌లో ఆయుర్దీప జ్యోతి వెలిగించే కార్యక్రమాన్ని బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ నిర్వహించారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని మాధవి నగర్, ఎల్‌బీఎస్ నగర్, ఆల్విన్ కాలనీ సొసైటీ ప్రాంతాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని ప్రధాని మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న సేవలు మరింత కొనసాగాలని, ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఆయుర్దీప జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్మ కలగాలని ఆకాంక్షించారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**అండర్ -14, అండర్-17 క్రీడల్లో ఎంజేపీటీ మలక్ పేట్,కార్వాన్ విద్యార్థుల విజయకేతనం...**

**పీడీలు పి.హేమంత్ కుమార్, ఎం సతీష్ లకు అభినందనల వెల్లువ**

**ఏ.జీ.వో కే.వెంకట్రావు**

**ఎంజేపీటీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ టి.శ్వేత**




**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఏ.జీ.వో కె వెంకటరావు అన్నారు. గోల్కొండ, సైదాబాద్ జోనల్ లెవల్లో జరిగిన అండర్–14,అండర్– 17 కబడ్డీ,ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడా విభాగాలలో దేశ్ముఖి మలక్పేట,కార్వాన్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ టి.శ్వేత మాట్లాడుతూ.. విద్యార్థులు అండర్ పోటీలు అండర్–14,అండర్ –17 క్రీడా విభాగాలలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఇద్దరు, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడలకు ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్లను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఏజీవో కే. వెంకట్రావు మాట్లాడుతూ.. విద్యార్థులను క్రీడల్లో నిష్ణాతులుగా తయారుచేసిన పాఠశాల పీడీలు ఎం సతీష్, పి. హేమంత్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడల్లో కూడా విద్యార్థులు విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీ శ్వేత, అధ్యాపక బృందం ఫిజికల్ డైరెక్టర్లను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి. శ్వేత, ఏటీపీ ఏ.రవిశంకర్, బి డబ్ల్యు జోత్స్న, పాఠశాల, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## 22ఎ నిషేధిత జాబితా నుంచి భూములను వెంటనే తొలగించాలి

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** ప్రభుత్వం 22ఎ నిషేధిత భూముల జాబితా నుంచి పేదల భూములను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి డిమాండ్ చేశారు. నిషేధిత భూముల జాబితా కారణంగా రాష్ట్రంలో వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. "నిషేధిత జాబితా నుంచి పేదల భూములను తొలగించడం చేతగాని ప్రభుత్వం, కొత్తగా భూ సర్వేలు నిర్వహించడం ఏంటి.?" అని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి హక్కులు అనుభవిస్తున్న భూములను 22ఎ జాబితాలో చేర్చడం వల్ల పేదలు తమ అవసరాలకు భూములను విక్రయించుకోలేక, క్రయవిక్రయాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని మండిపడ్డారు. సమస్యను పరిష్కరించకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ?సామాన్య ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి అడ్డంకులు లేకుండా 22ఎ నిషేధిత జాబితా నుంచి బాధితుల భూములను తక్షణమే మినహాయించి, వారికి పూర్తి హక్కులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యములో అన్నదానం



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడులోని పాత ఎస్సీ కాలనిలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మానించారు..మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు మాదగోని నరేందర్ ,పందుల యాదయ్య,పందుల శ్రీను,3 వార్డు సభ్యులు పందుల ప్రియాంక లింగస్వామి,పోలే వెంకటేశ్వర్లు,పోలే రాజు కాలని వాసులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో కొలనుగూడలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన..

**రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ..!**

**గ్రామ అభివృద్ధే లక్ష్యం --- నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి కృషి --- సర్పంచ్ బీరప్ప**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం, కందుకూర్ మండల కేంద్రంలోని కొలనుగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో మంజూరైన రూ.5 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కొలనుగూడ సర్పంచ్ గొరికెల బీరప్ప, ఉప సర్పంచ్ బండ వేణు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బీరప్ప మాట్లాడుతూ.. గ్రామంలో సరైన రోడ్లు లేక వర్షాకాలంలో బురద, గుంతలతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు, మహిళలు, వృద్ధులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల రవాణా కష్టాలు తీర్చేందుకు నాణ్యమైన రోడ్లు నిర్మించడమే తన మొదటి ప్రాధాన్యత అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బండ జగన్, రాసూరి కరణ్ జ్యోతి, ఆదరణ వెంకటేష్, ఆదరణ సుహాసిని, విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్ చారి, గ్రామ పెద్దలు పోతురాజు యాదయ్య, సయ్యద్ నజీర్, సోమ గణేష్, వేల్పుల అంజయ్య, పోతురాజు లక్ష్మయ్య, వేల్పుల శ్రీనివాస్, బండ శంకరయ్య, ఆదరి సామయ్య, వేల్పుల కలమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛతే సేవ'..చాటిచెప్పిన విద్యార్థులు..!!

**మహాదేవపూర్‌లో విద్యార్థుల అవగాహన ర్యాలీ, మానవహారం**

**పోటీ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**

**గ్రామ పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరం : సర్పంచ్ హసీనా**




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ ప్రజలకు సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు పరిశుభ్రతకు సంబంధించిన పోటీ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పారిశుధ్యం, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. స్వచ్ఛమైన గ్రామం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్యక్రమ నిర్వాహకులు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందిస్తే భవిష్యత్‌లో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మహాదేవపూర్‌ను పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్పన, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ర్యాలీ, మానవహారం స్థానికులను ఆకట్టుకున్నాయి.

## కష్టపడే కార్యకర్తలకు బీజేపీలో గుర్తింపు --- నిమ్మ అంజిరెడ్డి

**కందుకూరు బీజేవైఎం మండల అధ్యక్షుడిగా సామల దయాకర్ రెడ్డి నియామకం..!**

**దేబ్బడగూడకు చెందిన దయాకర్ రెడ్డికి యువమోర్చా పగ్గాలు**

**పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు - నిమ్మ అంజిరెడ్డి**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని బీజేపీ కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అన్నారు.మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామానికి చెందిన సామల దయాకర్ రెడ్డిని బీజేవైఎం మండల అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నిమ్మ అంజిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీకి నిరంతరం సేవ చేస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి యువతను చైతన్యపరిచి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు.నూతనంగా నియమితులైన బి జె వై ఎం మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డికి, సీనియర్ నాయకులు బొక్క నరసింహారెడ్డి, ఎల్మెటి దేవేందర్ రెడ్డి, జిట్టా రాజేందర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

## వర్షం వస్తే రహదారి జలమయం.. అల్లందేవిచెర్వు గ్రామస్థుల అవస్థలు



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలతో ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై పెద్ద మొత్తంలో నీరు నిలవడంతో వాహనాలు నెమ్మదిగా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక రహదారిపైనే నిలిచిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా, సుర్వి లింగస్వామి మాట్లాడుతూ వర్షం కురిసిన ప్రతిసారి గ్రామంలోని ప్రధాన రహదారిపై నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారిపై రోజుల తరబడి నీరు నిలవడం వల్ల వాహనదారులతో పాటు పాదచారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజల సమస్యను అధికారులు తక్షణమే గుర్తించి, రహదారిపై వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని సుర్వి లింగస్వామి కోరారు. గ్రామస్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మెగా ఉద్యోగ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ సీత పాండు

**ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు బంగారు అవకాశం.. తంగడపల్లిలో మెగా ఉద్యోగ మేళా**

**50కి పైగా కంపెనీలు.3,000 కి పైగా ఉద్యోగ అవకాశాలు**

**మాజీ జెడ్పిటిసి,ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్**




**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తంగడపల్లిలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించనున్న మెగా ఉద్యోగ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను సంస్థాన్ నారాయణపురం ఎస్సై సీత పాండు ఆవిష్కరించారు. సెప్టెంబర్ 27న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ మేళా జరగనుంది.ఇందులో 50కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని 3,000కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.కంపెనీలు, తయారీ రంగం,బీపీఓ,సమాచార సాంకేతికత, సాఫ్ట్‌వేర్,ఆరోగ్య సంరక్షణ,బ్యాంకింగ్, రిటైల్, అమ్మకాలు,మార్కెటింగ్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.మునుగోడు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు పొందాలని ఆసరా ఫౌండేషన్ నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రిక విలేకరి సంగిశెట్టి ధనుంజయ్,సోమన బోయిన కృష్ణ కుమార్ యాదవ్,సింగం కృష్ణ,బంగారు లక్ష్మణ్,సంగిశెట్టి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించొద్దు

## అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం గౌరవించాలి... సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు యం.డి. జహంగీర్

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యం.డి. జహంగీర్ అన్నారు. సాయుధ పోరాటంలో అమరులైన వారి కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించి ఆదుకోవాలని కోరారు. గురువారం రాత్రి గుండాల మండలం మరిపడిగలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. తొలుత అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మండల కార్యదర్శి మద్దెపురం రాజు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనలో రజాకార్లు, భూస్వాములు, దొరల దోపిడీ, వెట్టిచాకిరీ, అణచివేతకు వ్యతిరేకంగా రైతులు, వ్యవసాయ కూలీలు, పేదలు కులమతాలకు అతీతంగా ఐక్యంగా పోరాడారని తెలిపారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన ఈ పోరాటం దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు.

**"మతపోరాటంగా చిత్రీకరించడం సరికాదు"**

తెలంగాణ సాయుధ పోరాటాన్ని కేవలం మతపరమైన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని జహంగీర్ విమర్శించారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో భూస్వామ్య దోపిడీ, కులపీడన, సామాజిక అణచివేత, మహిళలపై హింస, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాడారని తెలిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ముస్లింలతో పాటు అన్ని వర్గాల ప్రజలు పోరాటంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. మహమ్మద్ ముఖ్దూమ్ మొహియుద్దీన్, షేక్ బందగీ, షోయబుల్లాఖాన్ వంటి వారు సైతం పోరాటంలో అమరులయ్యారని గుర్తుచేశారు. 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. చారిత్రక పరిణామాలను వక్రీకరించి మతం రంగు పులమడం సరికాదన్నారు. అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని, గ్రామాల్లో ఉన్న అమరవీరుల స్తూపాలను పోరాట చరిత్రకు సాక్ష్యాలుగా పరిరక్షించాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా పేదలకు విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్, మాజీ ఎంపీటీసీ సింగారం సునీత, జిల్లా కమిటీ సభ్యుడు గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు రాజు, అనిల్, ముత్యాలు, అనంతుల అంజయ్య, పెద్ద రామయ్య, పోతరబోయిన సత్యనారాయణ, బత్తిని బిక్షం, ఎం.డి. ఖలీల్, ఎం.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.





# మునుగోడు సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్ దంపతుల గొప్ప సేవాభావం

**బాలికల విభాగంలో మునుగోడు అగ్రస్థానం.**

**విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకున్న సర్పంచ్**

**350 మంది క్రీడాకారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్ దంపతులు**

**కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారులు**

**మునుగోడు (క్రైమ్ మిర్రర్)సెప్టెంబర్ 18 :** మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు హాజరై క్రీడలను తహశీల్దార్ నరేష్ ,క్రీడల కన్వీనర్ జానయ్య,మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం,పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ "క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి అన్నారు., చదువుతో పాటు ఆటల్లోనూ విద్యార్థులు రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి" అని పిలుపునిచ్చారు. తీవ్రమైన ఎండలను దృష్టిలో ఉంచుకుని క్రీడాకారుల ఆరోగ్యం కోసం సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పోటీల్లో పాల్గొంటున్న 350 మంది క్రీడాకారులకు 10 వేల 500 రూపాయలు విలువైన (ఓఆర్ఎస్) ప్యాకెట్లను సొంత ఖర్చులతో అందజేశారు.. క్రీడాకారులు అలసటకు గురికాకుండా ఉండటానికి ఈ ప్యాకెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. మునుగోడు వ్యాయామ ఉపాధ్యాయులు పిడి విద్యాసాగర్ ఆధ్వర్యములో క్రీడలు నిర్వహించారు. అన్ని క్రీడల్లో మునుగోడు అగ్రస్థానంలో నిలిచింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పిడి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.





# నీటి బోర్లు మరమ్మలలో మున్సిపల్ అధికారుల పూర్తి నిర్లక్ష్యం

**సదాశివపేట పట్టణంలో దాదాపు 40 బోర్లు వృథాగా ఉన్నాయి.. తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అధ్యక్షులు-దొడ్ల వెంకట్**

**క్రైమ్ మిర్రర్, సదాశివపేట:-** తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అధ్యక్షులు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ.. సదాశివపేట పట్టణంలోని 16 వార్డులో నీటి బోర్ పడిపోవడంతో వార్డు ప్రజలకు నీటి సమస్య తీవ్రతరమైంది. అందుకు సంబంధించి పట్టణ ఇంజనీర్ కు ఎన్నిసార్లు సంప్రదించిన ప్రయోజనం లేకుండా పోయింది. అంతేకాకుండా సదాశివపేట పట్టణంలో దాదాపు 35,40 బోర్లు పడిపోవడంతో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంతో అలాగే పడి ఉన్నాయి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయించి ప్రజల యొక్క నీటి దారర్తిని తీర్చాలని, మున్సిపల్ అధికారులు ఏదైనా సమస్య ఉంటే సరైన సమయంలో స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వీలైనంత తొందరగా బోర్ల రిపేర్ చేయించకపోతే జిల్లా కలెక్టర్ కలిసి వివరించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు తమవల్ల కాదని తెలియజేస్తే మేమే సొంత డబ్బుతో మనమతులు చేయిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ పట్టణ అధ్యక్షులు పరిగి శ్రీనివాస్. వార్డు ప్రజలు పార్నంది ఎల్లన్న, పెద్ద గొల్ల సురేష్, సాయి, కొత్త మహేష్ తదితరులు పాల్గొన్నారు.




క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం

తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి. ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595



# వెదురు సాగుతో గ్రామీణాభివృద్ధికి బాట..!!

**పచ్చని బంగారంగా వెదురు సాగును ప్రోత్సహించాలి: కలెక్టర్ రాహుల్ శర్మ**

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి వెదురు కీలకం**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచేందుకు వెదురు సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. వెదురును 'పచ్చని బంగారం'గా అభివర్ణించిన ఆయన.. సాగు, వినియోగం, విలువ ఆధారిత ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెదురుతో వివిధ ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా సంప్రదాయ వృత్తిదారులు, మేదర సంఘాల సభ్యులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చున్నారు. ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు, ఆధునిక డిజైన్లు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేదర సంఘ నాయకులు గైని చంద్రశేఖర్, బూర పద్మ, చందా ప్రసాద్, కుంచనపల్లి శ్రీధర్, రాజయ్య, శంకరయ్య, సంపత్, మస్కు జయ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించిన సంఘ నాయకులకు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఇ. ఇందిర కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం.. పరిసరాల శుభ్రతపై అవగాహన**

**ప్రభుత్వ పాఠశాలలో వైద్య శిబిరం.. షుగర్, బీపీ, రక్త పరీక్షలు**



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** విద్యార్థులు చిన్ననాటి నుంచే ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ సూచించారు. గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి నిత్యం చేతులను హ్యాండ్‌వాష్‌తో శుభ్రంగా కడుక్కోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తాము పాటించే ఆరోగ్య నియమాలను కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల ప్రజలకు కూడా తెలియజేసి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం అనేక అనారోగ్య సమస్యలను దూరం చేస్తుందని పేర్కొన్నారు.

**"విద్యార్థులకు వైద్య పరీక్షలు"**

పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో విద్యార్థులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్, బీపీతో పాటు అవసరమైన రక్త నమూనాలను సేకరించి వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్య సిబ్బంది పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ, సీహెచ్ఓ వెంకటేష్, గుండాల గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, ఎండీ షర్ఫుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ భూములను కాపాడాలి

**సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కులు కల్పించాలి**

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండ, జనగాం, చిల్లాపురం రెవెన్యూ పరిధిలోని గల వందల ఎకరాల ప్రభుత్వ భూములను అక్రమణల నుంచి కాపాడాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు హక్కు పట్టాలు అందించి వారికి భరోసా కల్పించాలని అన్నారు. భూమిపై ఆధారపడి జీవిస్తున్న పేద గిరిజనుల సమస్యలను అధికారులు సానుభూతితో పరిశీలించి అటవీశాఖ, రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని మండల పరిషత్ సమీక్ష సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు అర్హులైన సాగుదారులకు పట్టాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, కె శ్రీనివాస్,సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు, శాఖ కార్యదర్శిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీనివాసనగర్ లోని టింబర్ డిపోలను నగరం వెలుపలకి తరలించాలి - వై విక్రమ్

## కొత్తగూడెం - తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిని కలిసిన సిపియం ఖమ్మం బృందం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** స్థానిక శ్రీనివాసనగర్ లోని టింబర్ డిపోలను,కట్టెల మండెలను నగరం వెలుపలికి తరలించాలని సిపియం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ సమస్యపైన సిపియం బృందం కొత్తగూడెంలోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిని కలిసి ఫిర్యాదును అందజేశారు. సిపీయం బృందంతో అధికారులను కలిసిన అనంతరం, వై విక్రమ్ మాట్లాడుతూ శ్రీనివాసనగర్ ప్రాంతంలోని అనేక టింబర్ డిపోలు, కలప నిల్వలు మరియు కలపకు సంబంధించిన కార్యకలాపాలు నివాస ప్రాంతాల మధ్యలో కొనసాగుతున్నాయని, వీటి వలన ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని అన్నారు. కలపను కోయడం, లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా వంటి కార్యకలాపాల సమయంలో గాలిలో కలప దుమ్ము మరియు ఇతర ధూళి కణాలు వ్యాపిస్తున్నాయని తెలిపారు. ఇవి ఇళ్లలోకి, రోడ్లపైకి మరియు పరిసర ప్రాంతాల్లోకి చేరడం వల్ల వాయు నాణ్యత దెబ్బతింటోందని, ప్రజలకు అనేక రకాల శ్వాసకోస వ్యాధులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కలప కోత యంత్రాల వల్ల నిరంతర శబ్ద కాలుష్యం ఏర్పడుతోందని, రోడ్లపై కలప దుమ్ము పేరుకుపోవడం వల్ల ప్రజలకు అసౌకర్యం ఏర్పడుతోందని తెలిపారు. కలప వ్యర్థాలు, రంపపు పొట్టు మరియు ఇతర దహనశీల పదార్థాల వలన పర్యావరణం సైతం పాడవుతోందని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల నివాస ప్రాంతాలలో ఇలాంటి కార్యకలాపాలు కొనసాగడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాల్సి వస్తోందని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో మాన్ ఫోర్ట్ హై స్కూల్, సెయింట్ జోసెఫ్ హై స్కూల్, రాజేంద్రనగర్ హైస్కూల్,గీతాంజలి స్కూల్ , ఎస్ వి ఎం స్కూల్ వివాన్ స్కూల్ తదితర విద్యాసంస్థలు ఉన్నాయని, ఈ విద్యాసంస్థల్లో వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, వారికి సైతం ఈ టింబర్ డిపోల కార్యకలాపాలు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. టింబర్ డిపోల ప్రక్కనే ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయానికి సంవత్సరం పొడవునా వేల మంది భక్తులు వస్తుంటారని, వారికి కూడా ఇది ఓ పెద్ద సమస్యగా ఉందని తెలిపారు. ప్రభుత్వం టింబర్ డిపోల నిర్మాణం కొరకు నగరం వెలుపల స్థలం కేటాయించి, కొత్త ప్రాంతంలో ఆ పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ ప్రాంత ప్రజల పట్ల అధికారులు, ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించి, వెంటనే టింబర్ డిపోలను ఈ ప్రాంతం నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, లేకపోతే ప్రజలను సమికరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపియం కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరాజు, సిపియం త్రీ టౌన్ మండల కార్యదర్శి భుక్యా శ్రీనివాసరావు,సిపియం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, నాయకులు బండారు యాకయ్య, బండారు వీరబాబు, యర్రా మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం గ్రామాల విలీనానికి జె ఎ సి డిమాండ్....భారీ ర్యాలీ

### బీరప్పగుడి నుండి.ఎఫ్ సి డి ఎ వరకు జె ఎ సి శ్రేణుల పాదయాత్ర --- కమిషనర్ కు వినతిపత్రం

### ఫ్యూచర్ సిటీతోనే మహేశ్వరం అభివృద్ధి సాధ్యం --- కె ఎల్ ఆర్ భరోసా..!

### ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం గ్రామాల విలీనానికి జె ఏ సి నాయకుల డిమాండ్

**మహేశ్వరం ప్రతినిధి (హైదరాబాద్ మిర్రర్):** ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీరప్పగుడి నుండి ఎఫ్ సి డి ఎ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎఫ్ సి డి ఎ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఎఫ్ సి డి ఎ కమిషనర్ శశాంకను కలిసి వినతిపత్రం అందజేశారు. మహేశ్వరం మండలం హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్నందున ఫ్యూచర్ సిటీలో విలీనం చేస్తే మౌలిక వసతులు, రోడ్లు, ఉపాధి, విద్యా, వైద్య సౌకర్యాలు మెరుగుపడతాయని వినతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ జె ఎ సి చైర్మన్ వత్తుల రఘుపతి మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ వల్ల యువతకు ఉపాధి, ప్రాంతానికి అభివృద్ధి జరుగుతుందని, అయితే స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, దీ=ా నాయకులు, కొందరు సర్పంచ్ లు కావాలనే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. 20 ఏళ్లుగా మహేశ్వరం అభివృద్ధి శూన్యంగా ఉందని విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలోని ప్రతి గ్రామాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వట్టేలా మల్లేష్ యాదవ్, నాయకులు కర్నాటి మనోహర్, జగన్ రెడ్డి, నడికూడ శివ, అల్లే కుమార్, చాకలి యాదయ్య, సర్పంచ్ లు దేవేందర్ నాయక్, రాజు గొల్లూరి, చెపంగి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# డీజెఎఫ్ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ రఘునందన్‌రావు

### అక్టోబర్ 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలు

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 18: దళిత జర్నలిస్టుల ఫోరం (డీజెఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఎంపీ రఘునందన్‌రావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజెఎఫ్ నాయకులు ఎంపీని కలిసి మహాసభలకు ఆహ్వానించారు. రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ ఆధ్వర్యంలో నాయకులు ఎంపీని కలిసి మహాసభల నిర్వహణ, లక్ష్యాలు, దళిత జర్నలిస్టుల సమస్యలను వివరించారు. పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్‌లోని పీఎస్‌ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం పలు తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. దళిత జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, అర్హులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు పరిమితి లేని వైద్య సదుపాయం, ఉచిత బస్, రైలు పాసులు కల్పించాలని డిమాండ్ చేశారు. అభయహస్తం కింద రూ.12 లక్షలు, అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, నిరుద్యోగ భృతిగా నెలకు రూ.15 వేలు అందించాలని కోరారు. సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవులతో పాటు ప్రెస్ అకాడమీ చైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు, మేధావులు, ప్రజా సంఘాలు సహకరించాలని డీజెఎఫ్ నాయకులు కోరారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, డీజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవదాసు, సోషల్ మీడియా ఇన్‌చార్జి హెచ్. దాసు, జిల్లా కార్యదర్శి శంకర్, సలహాదారు మీనంపల్లి కిషన్‌రావు, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, జిల్లా ఉపాధ్యక్షుడు దానం మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ధి సుధీర్ ఫౌండేషన్ విద్యార్థులకు నిత్యవసర సరుకుల పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఫ్రెండ్స్ గ్రూప్ అద్వర్యంలో ధి సుధీర్ ఫౌండేషన్ విద్యార్థుల భోజన నిమిత్తం నిత్యవస సరుకులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ది సుదీర్ ఫౌండేషన్ ఫౌండర్ రాజీవ్ ఆధ్వర్యంలో సుమారు 120 మంది విద్యార్థులకు విద్యతోపాటు హాస్టల్ సదుపాయం ఇవ్వడం జరుగుతుందని, ఇక్కడకి వచేపిల్లలు తల్లిదండ్రులు లేనివారు, ఒంటరి మహిళలు, ఎటువంటి ఆర్థిక స్తోమత లేని అనాధ పిల్లలకు విద్య హాస్టల్ వసతి బోజనాలకు చాలా ఖర్చు అవుతుందని, వీరి అందరిని అద్దె హాస్టళ్లలో చదివిజేచడం వల్ల చాల ఆర్థిక భారం పడుతుందని కనీసం భోజనాలు కూడా సరియైన సమయానికి ఇవ్వలేని పరిస్థితి ఉందని, వివిధ సోషల్ మీడియా ద్వారా మా మితులు ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు తెలుసుకొని మాకు తోచిన సహాయంగా నిత్యావసర సరుకులు ఫౌండేషన్ వారికి అందించి పిల్లల యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఇదేవిదంగా ఎవరైనా సహాయం చేయదలిచిన వారు ఫౌండర్ రాజీవ్ 9959123029 గల నబర్ కు సంప్రదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు సూరిబాబు, ఆనంద్, రమేష్, సంగారెడ్డి, లక్ష్మన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.






# టర్కీ దేశ ప్రతినిధులతో కలిసి రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

### రామప్ప శిల్పకళా వైభవానికి విదేశీ ప్రతినిధుల ప్రశంసలు



**వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్:** విదేశీ ప్రతినిధుల పర్యటనలో భాగంగా గౌరవ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి శుక్రవారం ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలం లోని పాలంపేట గ్రామం గల చారిత్రక రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఆయన వెంట టర్కీ దేశానికి చెందిన అక్కడిఉపాధ్యాయ సంఘం Egitim-Bir-Sen ప్రతినిధులు, మెసూత్ ఒమర్, నూరుల్లా AIFTO అధ్యక్షులు డా" అశ్విన్ కుమార్ , సెక్రెటరీ జనరల్ శ్రీ రోజ్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, మహిళా ప్రతినిధులు సందర్శించారు. లి ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈఓ ఇమ్మడి భాస్కర్ ఏమ్మెల్సీ, విదేశీ ప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. రామప్ప దేవాలయంలోని అద్భుతమైన శిల్పకళ, కాకతీయుల నిర్మాణ నైపుణ్యం, శిల్ప సంపదను విదేశీ ప్రతినిధులు ఆసక్తిగా తిలకించారు. దేవాలయంలోని ప్రతి శిల్పం వెనుక ఉన్న కళా నైపుణ్యాన్ని చూసి వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. కాకతీయుల కళా వైభవాన్ని, ఆనాటి శిల్పుల ప్రతిభను వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి స్వయంగా వారికి రామప్ప దేవాలయ విశిష్టతలను వివరించారు. ముఖ్యంగా రామప్ప దేవాలయ నిర్మాణంలో వినియోగించిన తేలికపాటి ఇటుకల ప్రత్యేకతను విదేశీ ప్రతినిధులకు ప్రత్యక్షంగా చూపించారు. నీటిలో ఉంచినప్పుడు తేలియాడే లక్షణం కలిగిన ఆ ఇటుకల తయారీ విధానం, వాటి ప్రత్యేకత గురించి వివరించడంతో విదేశీ ప్రతినిధులు ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ రామప్ప దేవాలయ చరిత్ర, కాకతీయ రాజుల వైభవం, దేవాలయంలోని వివిధ శిల్పాల విశిష్టత, వాటి వెనుక ఉన్న కళాత్మకతను ఒక్కొక్క అంశం వివరించారు. ఆయన వివరణను విదేశీ ప్రతినిధులు ఎంతో ఆసక్తిగా ఆలకించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర భిక్షం గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి వంగం మహేంద్ర రెడ్డి, పీఆర్టీయూటీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు వేమ్ యాకూబ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి ,ఉమ్మడి భూపాలాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు దేవులపల్లి సర్యనారాయణ. వెంకటాపురం మండల అధ్యక్షులు అడిచెర్ల రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి బోంతల కమలాకర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు కనతల నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పాద్య తులసీరాంతో పాటు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, డిప్యూటీ తహసీల్దార్ భవానిప్రసాద్, ఏస్సై సతీష్, ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలిసులు అరుణ్, దశరథ్, శ్రీకాంత్, రెవిన్యూ, పోలీస్, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్సీ వెంట వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు కూడా ఈ పర్యటనలో పాల్గొని రామప్ప దేవాలయ చారిత్రక, సాంస్కృతిక విశిష్టతలను వీక్షించారు.

# రావిర్యాలలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..!

### బైక్ ర్యాలీ, ప్రత్యేక పూజలతో ఘనంగా విశ్వబ్రాహ్మణ ఆరాధ్య దైవ జయంతి

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం మండలం,రావిర్యాల గ్రామంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు జాపాల శ్రీనివాసాచారి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బైక్ ర్యాలీ చేపట్టి, విశ్వకర్మ భగవానునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, దేవతల శిల్పి అయిన విశ్వకర్మ భగవానుడు జయంతిని ప్రతి ఏటా భాద్రపద మాసంలో ఘనంగా జరుపుకుంటారు. సమస్త విశ్వాన్ని, దేవతలకు ఆయుధాలను, పుష్పక విమానాన్ని, ద్వారకా నగరాన్ని నిర్మించిన ఘనత విశ్వకర్మకే దక్కుతుందన్నారు. విశ్వబ్రాహ్మణులకు ఆరాధ్య దైవమైన ఆయన అనుగ్రహంతో సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం మండల అధ్యక్షుడు పులియోజు వెంకటాచారి హాజరయ్యారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు మహేశ్వరం శ్రీనివాసాచారి ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రప్రకాశ్ చారి, కోశాధికారి పులియోజు నవీన్ చారి గౌరవ సలహాదారులు రాజనంద్ చారి, గోవింద చారి, దశరథ చారి, రఘునంద చారి తదితర విశ్వకర్మ బంధుమిత్రులు పాల్గొన్నారు. వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



# వెయ్యి రోజుల ప్రజా పాలనలో రెండు వేల కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్యాయాదవ్



**క్రైమ్ మిర్రర్ సంస్థాన్ నారాయణపురం:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రెండు వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన రాజ్ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్ల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి హ్యామ్ పథకాల ద్వారా వెయ్యి కోట్లకు పైగా మంజూరు అయ్యాయని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లను ఆర్అండ్ బి రోడ్లుగా మార్చి డబల్ రోడ్డుగా వేయడం. పంచాయతీ రాజ్ రోడ్డు 12 ఫీట్ల ఉండేదాన్ని 18 ఫీట్లుగా వేస్తు పెద్ద ఎత్తున విధులు మంజూరు చేశారని చెప్పారు. విద్యుత్ సబ్ స్టేషన్లు,హెల్త్ సబ్ సెంటర్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్. తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు పట్టుబట్టి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో ఇన్ని నిధులు రాలేదని వచ్చిన నిధులు కూడా రాజ్ గోపాల్ రెడ్డి రాజీనామా తోనే వచ్చాయని పేర్కొన్నారు .నియోజకవర్గంలో తమ ఉనికి చాటుకోవడం కోసమే బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారం అడ్డం పెట్టుకొని కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు దోచుకుందని విమర్శించారు. నిండు అసెంబ్లీలో కెసిఆర్ కుటుంబ దోపిడీని సీఎం రేవంత్ రెడ్డి బయట పెట్టడం తో కేటీఆర్,హరీష్ రావు లు కల్లు తాగిన కోతి లాగా అరుస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ ఆక్రమించిన భూములపై అక్రమంగా సంపాదించిన ఆస్తులపై విచారణ జరిపి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంపించాలని ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో సీనియర్ నాయకులు మందుగుల బాలకృష్ణ, కుక్కల నరసింహ,సర్పంచ్ లు జరుపుల జగన్,కరెంటు లక్ష్మీశ్రీరామ్ నాయక్, తోటకూరి శంకర్ లోడ్ రఘు,నాయకులు కురిమిద్దే గోపాల్, బద్దుల యాదగిరి, జేరుపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మిత్రా టీమ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్):** ఉపాధ్యాయుల సేవలను, అంకితభావాన్ని గౌరవిస్తూ మిత్రా టీమ్, కూకట్‌పల్లి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 పాఠశాలలకు చెందిన 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అవోప రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యతో పాటు విద్యార్థుల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, మానవతా విలువలను పెంపొందించాలని సూచించారూ. జేఎన్టీయూ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా , బిజెపి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి శ్రావంతి కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరై ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. వారు ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ ప్రోత్సాహకరమైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను గుర్తించి గురు శ్రేష్ట అవార్డులు తదితర సత్కారాలతో అభినందించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో, ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులలో ఎంతో ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మిత్రా టీమ్ పాఠశాలల ఛైర్మన్లు రవీందర్ రావు, అశోక్ , నరేందర్, మల్లేష్ , శ్రీశైలం , ఇంద్రసేనారెడ్డి గారు, వెంకట్ స్వామి , నాగరాజు, రమణ గారు, విష్ణువర్ధన్ గారు కీలక పాత్ర పోషించారు.వారి సమన్వయం, సహకారంతో కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. ఉపాధ్యాయులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సేవలను గౌరవించిన మిత్రా టీమ్‌ను పలువురు అభినందించారు.



### నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ ప్రాంతంలో కాలనీ వాసులు ఏర్పాటుచేసిన నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ కమిటీ సభ్యులు లడ్డు ఆహ్వానం మేరకు వినాయకుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వరుని ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు, సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్, కాలనీ వాసులు, ప్రతినిదులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కే లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

### భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు ..నేడు మహా అన్నదాన ప్రసాద పంపిణీ



**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల:** నేరేడుచర్ల పట్టణంలోని ఎస్. ఆర్.కె అపార్ట్మెంట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.అపార్ట్మెంట్ లో 42 ప్లాట్ల యజమానులంతా ఒకే కుటుంబంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఇరువురు దంపతులు పీఠలపై కూర్చుంటుండగా వేద పండితులు ఇరువంటి శ్రీపాద శర్మ స్వామివారికి పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా 5వ రోజు శుక్రవారం లక్ష్మీ గణపతి పూజ ను సాంప్రదాయ బద్దంగా అత్యంత భక్తిశ్రద్దలతో జరిపించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పూజలలో కూర్చున్నారు. ఇదిలా ఉండగా శనివారం మహా అన్నప్రసాదం పంపిణీ చేసేందుకు అపార్ట్మెంట్ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేశారు. అపార్ట్మెంట్ కమిటీ అధ్యక్షులు బోనగిరి అంజయ్య, చిత్తనూరు రామకృష్ణ, అరబండి కిరణ్ కుమార్, సుంకరి క్రాంత్ కుమార్,కందిబండ హరిప్రసాద్,యీగా శ్రీనివాస రావు,రాచకొండ శ్రీనివాసరావు, రావులపల్లి రోశయ్య, కురువెళ్ల రవి, శ్రీరామ్ తరుణ్, కంది బండ కిరణ్, శానం నరసయ్య, ఆదినారాయణ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# మెగా జాబ్ మేళా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

### కోదాడలో ఏర్పాట్లను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి పరిశీలించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**కోదాడ సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్):** కోదాడలో ఈ నెల 19న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి పరిశీలించారు. కోదాడలోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో నిర్వహించనున్న ఈ జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ముందుగా జాబ్ మేళా ప్రాంగణంలోని వివిధ స్టాల్స్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున అవసరాన్ని బట్టి అదనపు రిజిస్ట్రేషన్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వివిధ కంపెనీల ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంతో పాటు, జాబ్ మేళాకు వచ్చే యువత, తల్లిదండ్రులు, అధికారులు, వీఐపీల వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు.అదేవిధంగా తాగునీరు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, భోజన వసతులు, మొబైల్ టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అవసరమైన ప్రాంతాల్లో వాటర్‌ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేసి, వర్షం కారణంగా జాబ్ మేళాకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చే అవకాశం ఉన్నందున వివిధ శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విభాగం అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కోదాడ, హుజుర్‌నగర్ ఆర్డీఓలు సూర్యనారాయణ, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### రాపాక విజయరాజు తల్లిని పరామర్శించిన ఎంపీ రఘునందన్‌రావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 18:** గుండె శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న డిజెఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు, జర్నలిస్ట్ రాపాక విజయరాజు తల్లిని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు శుక్రవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎంపీ.. వైద్యుల సూచనలు పాటిస్తూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజయరాజు, ఆయన సతీమణి విజయలక్ష్మి, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి తదితరులు పాల్గొని విజయరాజు తల్లిని పరామర్శించారు. తన తల్లిని పరామర్శించిన ఎంపీ రఘునందన్‌రావు, ఇతర నాయకులకు రాపాక విజయరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## 22ఏ భూములపై బీఆర్‌ఎస్ దుష్ప్రచారం చేస్తోంది

### కేటీఆర్, హరీశ్‌రావుపై టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం విమర్శలు



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 18: 22ఏ నిషేధిత భూముల విషయంలో బీఆర్‌ఎస్ నేతలు ప్రజలను గందరగోళానికి గురిచేసేలా ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం విమర్శించారు. సంగారెడ్డిలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి ద్వారా 22ఏ జాబితాలో 22.93 లక్షల ఎకరాలు చేర్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విస్తీర్ణాన్ని ఏడు లక్షల ఎకరాలకు తగ్గించామని సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ప్రస్తుతం 22ఏలో 3.75 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో అసైన్డ్ భూముల విషయంలో అక్రమాలు జరిగాయని ఆరోపించిన ఆయన, సంబంధిత భూముల వివరాలను ఆధారాలతో సహా బయటపెడతామని అన్నారు. దళితులు, జర్నలిస్టులు, సర్పంచులు తదితర వర్గాలకు గత పాలనలో అన్యాయం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందన్నారు.బీజేపీ, బీఆర్‌ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందన్న తన అభిప్రాయాన్ని సైతం సత్యం శ్రీరంగం వ్యక్తం చేశారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి చేర్యాల ఆంజనేయులు, సీడీసీ చైర్మన్ గడీల రామ్‌రెడ్డి, రఘుగౌడ్, మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, పట్టణ అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

### అనధికార నిర్మాణాలపై సీఎంసీ కొరడా......

**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్:** సైబరాబాద్ పరిధిలో అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం చేసింది.శుక్రవారం మూడు జోన్లలో చేపట్టిన తనిఖీల్లో 13 అనధికార నిర్మాణాలను గుర్తించి, 14 నిర్మాణాలను కూల్చివేశారు. 2 నిర్మాణాలకు నోటీసులు జారీ చేశారు.

జోన్ ల వారీగా: శేరిలింగంపల్లి – 4, కూకట్‌పల్లి – 4, కుత్బుల్లాపూర్ – 6

గుర్తించిన ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిష్కరించాలని, తనిఖీలు నిరంతరం కొనసాగించాలని సీఎంసీ కమిషనర్ ఆదేశించారు.



# తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే : సబితా ఇంద్రారెడ్డి

బంజారా సమాజ అభివృద్ధికి బి ఆర్ ఎస్ ప్రభుత్వమే ఎంతో కృషి చేసింది

సంత్ సేవాలాల్ కు సముచిత గౌరవం కల్పించింది కేసీఆర్ --- మాజీ మంత్రి సబిత

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే - సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, బంజారా ప్రజలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, దీ=ా అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకే దక్కుతుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.బంజారా సమాజం ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వారి ఆత్మగౌరవం, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని ఆమె తెలిపారు. గతంలో ప్రధాన గ్రామాల పరిధిలోని తండాలుగా ఉన్న ప్రాంతాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా తండాల ప్రజలకు స్థానిక పాలనలో ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించారని, అలాగే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా ప్రకటించడం ద్వారా బంజారా సమాజ ఆరాధ్య దైవానికి సముచిత గౌరవాన్ని కల్పించిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. బంజారా సమాజానికి 6% ఉన్న రిజర్వేషన్లను 10% గా పెంచడం చారిత్రాత్మక నిర్ణయమని, అలాగే బంజారా హిల్స్‌లో బంజారా భవన్ నిర్మించి బంజారా సమాజానికి అందించడం ద్వారా వారి ఆత్మగౌరవానికి పెద్దపీట వేశారని తెలిపారు. బంజారా భవన్ కేవలం భవనం మాత్రమే కాదని, బంజారా సమాజ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆత్మగౌరవ కేంద్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంజారా కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫతేనగర్‌లో ఘనంగా ఏకదంత యూత్ అసోసియేషన్స్ అన్నదానం

**వినాయక ఉత్సవాల్లో భాగంగా 1,500 నుంచి 2,000 మందికి అన్నప్రసాద వితరణ**

**ముఖ్యఅతిథిగా డిసిసి కార్యదర్శి వినయ్ ముదిరాజ్**

**బాలానగర్, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఫతేనగర్‌లోని ఏకదంతా యూత్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1,500 నుంచి 2,000 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంతో ఫతేనగర్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఏకదంతా యూత్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాలుగా వినాయక ఉత్సవాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తూ వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ డీసీసీ కార్యదర్శి వినయ్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, వరాల స్వామి, రాము ముదిరాజ్, ఆర్కే రాజు పటేల్, రవి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఏకదంతా యూత్ అసోసియేషన్స్ సభ్యులు, యువకులు, భక్తులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఆర్‌డీఓ, డీసీపీ

**అంజనీపుత్ర ఎస్టేట్ గణేష్ ఉత్సవాల నిర్వహణపై ప్రశంసలు**





**మంచిర్యాల, సెప్టెంబర్ 18:** పట్టణంలోని సున్నంబట్టివాడ 100 ఫీట్ రోడ్డులో అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వరసిద్ధి వినాయకుడిని మంచిర్యాల ఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీసీపీ భాస్కర్ శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదపండితుల నుంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతకు ప్రతీక: ఆర్‌డీఓ**

ఈ సందర్భంగా ఆర్‌డీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏటా భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కాలనీవాసులంతా కలిసికట్టుగా ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంతోపాటు ప్రశాంత వాతావరణానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు నిరంతరంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో తనను భాగస్వామిని చేసి స్వామివారి సేవలో పాల్గొనే అవకాశం కల్పించిన అంజనీపుత్ర ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

**శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి: డీసీపీ**

అనంతరం డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలు, ఆనందాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గ్రామగ్రామాన, వాడవాడలా ప్రజలు భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 2,800కు పైగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు వెల్లడించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతల విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలను విజయవంతంగా నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర ఎస్టేట్ నిర్వాహకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శిష్యుడి విజయమే....గురువుకు అతిపెద్ద గౌరవం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని "తెలంగాణ గుర్తింపు పొందిన అఫడబుల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రాపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో గురు సన్మాన్ పురస్కార్ 2026 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గాజులరామారం లోని పద్మావతి కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద గౌడ్ హాజరయ్యారు. కుత్బుల్లాపూర్ లోని ప్రయివేట్ పాఠశాలలో పనిచేస్తున్న 150 మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతూ, క్రమశిక్షణతో కూడిన బంగారు భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలా కృషి అభినందనీయమని, శిష్యుడి విజయమే గురువుకు అతిపెద్ద గౌరవమని,అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీయులు గా అవార్డులు పొందిన ఉపాధ్యాయులపై విద్యార్థులను సన్మార్గంలో తీర్చిదిద్దే బాధ్యత నేటి నుండి రెట్టింపు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, బిర్రు ఆంజనేయులు, ట్రపసా గ్రేటర్ కుత్బుల్లాపూర్ చైర్మన్ కోలా వెంకటేష్ ముదిరాజ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, సిహెచ్ నరసింహులు, నరసింహులు గౌడ్, శ్యాం, ఆంజనేయులు, వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్ , పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, పలువురు నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవనం ప్రారంభమెప్పుడు ..!

**నిరుపయోగంగా నూతన కట్టడం**

**గ్రంథాలయం ప్రారంభించి నిరుద్యోగ యువత ఇబ్బందులు తొలగించండి**

**మంత్రి ఉత్తమ్ కు బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ విజ్ఞప్తి**



**క్రైమ్ మిర్రర్ , నేరేడుచర్ల** నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం జరిగి ప్రారంభం కాక నేటికి అలంకార ప్రాయంగానే మిగిలిందనీ భవనం ప్రారంభించి అన్ని రకాల కాంపిటేటివ్ పుస్తకాలు అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ కోరారు. విజ్ఞాన భాండారాలైన, ఆధునిక దేవాలయాలు గా ప్రసిద్ధిగాంచిన గ్రంథాలయాల నిర్మాణం పూర్తయి చాన్నాళ్లు అయినందున హుజూర్ నగర్,నేరేడుచర్లలో తక్షణమే మంత్రి ఉత్తమ్ వాటిని ప్రారంభించి నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తేవాలని గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ ముందు బీఆర్ఎస్,నిరుద్యోగ యువతతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు ఉండే గదులు కావు అని అవి జ్ఞానానికి నిలయాలు, యువత భవిష్యత్తుకు బాటలు వేసే కేంద్రాలన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఖరీదైన పుస్తకాలు, కోచింగ్ సౌకర్యాలు అందుబాటులో లేకపోయినా, గ్రంథాలయాలు వారికి ఎంతో ఉపయోగపడతాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు పుస్తకాలు, పత్రికలు, ప్రశాంతమైన చదువు వాతావరణం అవసరం అలాంటి జ్ఞాన భాండాగారాలు మూసి ఉంటే నష్టపోయేది ఒక భవనం కాదు చదువుకునే అవకాశం, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత సమయం,వారి భవిష్యత్తు అని వెనువెంటనే వాటిని ప్రారంభించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తక్కెళ్ల నాగార్జున, షేక్ నాగుల్ మీరా, పత్తిపాక రమేష్ ,గౌతమ్ వాస విజయ్,బోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడీఎఫ్ కాలనీలో భారతీయం సత్యవాణి ప్రవచనాలు

**మట్టి గణపతితో.. ప్రకృతికి రక్ష!**

**సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన**



**అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 18:** వినాయక చవితి ఉత్సవాలతో అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో భక్తి సందడి నెలకొంది. వినాయక చవితి సందర్భంగా భారతీయం సత్యవాణి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ సనాతన ధర్మం, వినాయకుడి ఆరాధన, మన సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను ఆమె వివరించారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని సత్యవాణి పిలుపునిచ్చారు. ప్రకృతి విధ్వంసంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. సెల్‌ఫోన్ వినియోగాన్ని కూడా అవసరమైన మేరకే పరిమితం చేసుకోవాలని, రేడియేషన్ ప్రభావాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. తల్లే పిల్లలకు తొలి గురువు అని పేర్కొన్న సత్యవాణి.. పిల్లలు మంచి సంస్కారం, విలువలు, నడవడికను ముందుగా తల్లిదండ్రుల నుంచే నేర్చుకుంటారని తెలిపారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సత్యవాణి ఆధ్యాత్మిక, సామాజిక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటివరకు దాదాపు 2 లక్షల మంది విద్యార్థులను కలుసుకుని విలువలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఆమె ప్రవచనాలను ఆలకించేందుకు కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# లోన లొటారం పైన పటారం అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**అన్ని తెలిసినా పట్టించుకోని మండల విద్య అధికారుల నిర్లక్ష్యం**

**మోసపోయిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన**

**గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాల సీజ్.. విద్యాధికారి ఎస్ జయరాములు**



**వనపర్తి సెప్టెంబర్ 18 క్రైమ్ రిపోర్టర్:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో గుర్తింపు అనుమతులు లేకుండా నడుపుతున్న. సంస్కార్ ఇంటర్నేషనల్ . సరస్వతి ఇంటర్నేషనల్. పేర్లతో నడుపుతున్న పాఠశాలను పెబ్బేరు మండల విద్యాధికారి యస్ జయరాములు రికార్డులను పరిశీలించి పాఠశాలను శుక్రవారం సీజ్ చేయడం జరిగింది. ఆ పాఠశాలలోని విద్యార్థులను ఆన్లైన్ లో విద్యాశాఖ అధికారి చెక్ చేస్తే పెబ్బేరు మండలంలో . వేరే ప్రైవేట్ పాఠశాలల్లో రికార్డుల్లో . ఆన్లైన్లో ఉండి ఈ పాఠశాలలో చదువుతున్నారని. విద్యార్థులను. రికార్డులోఉన్న స్కూల్ లోకి పంపించేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జయరాములు మాట్లాడుతూ.విద్యాశాఖ నుండి గుర్తింపు అనుమతులు పొందకుండా పాఠశాల తరగతులను నిర్వహించడం పాఠశాల విద్య జీవో ఎంఎస్ నెం.1 ప్రకారం చట్టరీత్యా నేరం మరియు అట్టి నిర్వాహకులకు జరిమానాతో పాటు మరియు ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం ద్వారా విద్యాశాఖ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించే ముందు ఆ పాఠశాల గుర్తింపు అనుమతులు ఉన్నాయా లేదా అనే పూర్తి వివరాలు తెలుసుకుని చేర్పించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. పెబ్బేరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుండ్రాతి నరసింహ గౌడ్ .వెంకటేష్, MRC కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## తంగడపల్లి లో నిరుద్యోగ యువతకు 'ఆసరా' మెగా ఉద్యోగ మేళా

**నాంపల్లి, సెప్టెంబర్ 18:** మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా 'ఆసరా ఫౌండేషన్' ఆధ్వర్యంలో తంగడపల్లిలో భారీ మెగా ఉద్యోగ మేళాను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ నేతృత్వంలో ఈ నెల 27న జరగనున్న ఈ ఉద్యోగ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఎస్ఐ కే. లింగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సెప్టెంబర్ 27వ ఆదివారం, ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తంగడపల్లి. 50కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటుండగా, మొత్తం 3,000కి పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఈ ఉద్యోగ మేళాలో తయారీ రంగం బీపీఓ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, బ్యాంకింగ్, రిటైల్ --అమ్మకాలు, మార్కెటింగ్ తదితర ప్రముఖ రంగాలకు చెందిన కంపెనీలు నిరుద్యోగులను ఎంపిక చేసుకోనున్నాయి. మునుగోడు నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల యువతీ యువకులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగం సాధించాలని ఆసరా ఫౌండేషన్ నిర్వాహకులు పిలుపునిచ్చారు. వివరాల కోసం 9030013084 నంబర్ ను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో దామెర ఉత్తరయ్య, జంపాల శ్రీకాంత్, దాసరి లక్ష్మణ్, పూదరి రాజు, గణేష్, నరేష్, మంగి మధు, కోరే సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా గణపతి పూజలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక గణపతి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వినాయకుడికి పూజలు చేసి హారతి ఇచ్చారు. సర్కిల్ కార్యాలయ సిబ్బంది, అధికారులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యాలయంలో భక్తి వాతావరణం నెలకొంది. వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమం అనంతరం సిబ్బందికి ప్రసాదం పంపిణీ చేశారు.

## మైలర్‌దేవ్‌పల్లి, కాటేదన్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డి నగర్, ఆర్‌జీకే కాలనీ, కాటేదన్ తదితర ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి మండపాలను సందర్శించిన ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత, ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రజలు, యువకులు సహకరించాలని కోరారు. వినాయక మండపాల వద్ద తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ నగర్‌లో ఘనంగా ప్రత్యేక పూజలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): శివాజీ నగర్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 127 మణికొండ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సావిత్రి తదితరులు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి హారతి ఇచ్చి, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో శివాజీ నగర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాలను నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు.

## పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు సువర్ణావకాశం !




**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** రాష్ట్రంలో త్వరలో జరగబోయే సబ్ ఇన్ స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల కోసం ఉచిత/ప్రత్యేక కోచింగ్ క్లాసులు!నిరుద్యోగ యువతీ యువకులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో, మన నల్గొండ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ పర్యవేక్షణలో అత్యుత్తమ ఫ్యాకల్టీచే ఈ శిక్షణ ఇవ్వబడుతుంది. మీ ఖాకీ కలని నిజం చేసుకోవడానికి ఇదొక అద్భుతమైన అవకాశం. అకామిడేషన్ కూడా ఉచితంగా ఇవ్వబడును దీనికి సంబంధించిన స్క్రీనింగ్ టెస్ట్ ఈ ఆదివారం నల్గొండ దేవరకొండ మిర్యాలగూడ నందు నిర్వహించబడును ఇందులో అర్హత సాధించిన వారికి ఉచితంగా అకామిడేషన్ తో పాటు ఇండోర్, అవుట్ డోర్ శిక్షణ ఇవ్వబడును ఆశావాహులు నాంపల్లి పీఎస్ కు వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోగలరు నాంపల్లి ఎస్సై కే లింగారెడ్డి కోరారు.

## శివసాయి నగర్‌లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): జీహెచ్ఎంసీ-123 డివిజన్ పరిధిలోని శివసాయి నగర్ ఫేజ్-4లో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కుంకుమ పూజ, గణపతి హోమం, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ మహేంద్ర గౌడ్, హరీష్ గౌడ్, మోహన్, రమేష్ గౌడ్, తిరుపతి, పరమేష్, రాము, రాజు, శైలేందర్, కృష్ణ అగర్వాల్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలో పాల్గొన్నారు. గణపతి హోమం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రేపు కోదాడలో మెగా జాబ్ మేళా

**మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి చొరవతో "మెగా జాబ్ మేళా"**

**కోదాడ, సెప్టెంబర్ 18 క్రైమ్ మిర్రర్ :** గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో శనివారం కోదాడలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేళాలో 300కు పైగా కంపెనీలు పాల్గొని, 3,500కు మించిన ఉద్యోగాలను కల్పించేందుకు నియామక ప్రక్రియ చేపట్టనున్నాయి.రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి సమన్వయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ఈ మేళా నిర్వహణకు సహకరిస్తున్నాయి.ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆహ్వానించారు.సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి--భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి--కొత్తగూడెం జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ మేళాలో పాల్గొననున్నారు. కంపెనీల ప్రతినిధులతో నేరుగా మాట్లాడడంతోపాటు ఒకే చోట ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశం వారికి లభించనుంది.ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ పట్టభద్రులతోపాటు డిప్లొమా, ఇతర విద్యార్హతలు కలిగిన యువతీ యువకులు తమకు సరిపడే ఉద్యోగాలను గుర్తించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఉద్యోగ ఇంటర్వ్యూల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లడం, కంపెనీలను నేరుగా సంప్రదించలేకపోవడం, సరైన సమాచారం అందకపోవడం వంటి సమస్యలు గ్రామీణ యువతకు అడ్డంకిగా మారుతున్నాయి. ఈ ఇబ్బందులను తగ్గించి, కంపెనీలనే యువతకు దగ్గర చేయాలనే ఉద్దేశంతో కోదాడలో ఈ మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేశారు.2025 అక్టోబర్‌లో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఉద్యోగ మేళాలో 200కు పైగా కంపెనీలు పాల్గొనగా, సుమారు 900 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఆ మేళా విజయాన్ని కొనసాగిస్తూ తీం ఈసారి మరింత భారీ స్థాయిలో కోదాడలో నియామక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఐదు జిల్లాల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు తగిన ఉద్యోగాన్ని పొందేందుకు శనివారం కోదాడలో జరిగే మెగా జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి.



## జగిత్యాల అర్బన్‌లో ఘనంగా 'జాతీయ పోషణ మాసం' వేడుకలు...!

**తండ్రులు, పురుషులు కూడా భాగస్వాములు కావాలి: సీడీపీవో జయప్రద**

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల అర్బన్-2 సెక్టార్ పరిధిలోని 33వ వార్డులో 33వ వార్డు కౌన్సిలర్ పంబాల సుజాత రాము అధ్యక్షతన, సీడీపీవో జయప్రద ఆధ్వర్యంలో 'జాతీయ పోషణ మాసం' కార్యక్రమాన్ని తండ్రులు మరియు మగవారి భాగస్వామ్యంతో నిర్వహించారు. కార్యక్రమ ముఖ్యాంశాలు: మొదటి 1000 రోజులు - ప్రాముఖ్యత: గర్భిణులు, బాలింతలు, రెండేళ్ల లోపు పిల్లల మెదడు అభివృద్ధిలో తండ్రులు, పురుష సభ్యుల బాధ్యతపై సీడీపీవో అవగాహన కల్పించారు. ఆరోగ్య జాగ్రత్తలు: గర్భిణులు అంగన్వాడీ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకుని, సంపూర్ణ భోజనం, పాలు, గుడ్లు తీసుకోవాలని, క్రమం తప్పకుండా టీటీ ఇంజెక్షన్లు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా చూడాలన్నారు.శిశు సంరక్షణ: బాలింతలు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత బాలామృతం, అనుబంధ ఆహారం అందిస్తూ రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలి.ప్రత్యేక కార్యక్రమాలు: పోషణ మాసంలో భాగంగా అన్నప్రాసన, శ్రీమంతం, అక్షరాభ్యాసం నిర్వహించారు.కౌన్సిలర్ సూచనలు: 3 నుంచి 6 ఏళ్ల పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి పంపాలని, కిశోర బాలికలకు విద్య, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, షీ టీమ్స్, సఖి (181) హెల్ప్‌లైన్ గురించి కౌన్సిలర్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో జయప్రద, కౌన్సిలర్ పంబాల సుజాత రాము, సూపర్వైజర్లు మమత, స్వరూప రాణి, వార్డు ఆఫీసర్, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పూజిత, శారద, గౌతమి, హేమ, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, హారిక, తండ్రులు, మగవారు, గర్భిణులు, బాలింతలు, ఆయాలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీబీఐటీలో ఘనంగా ప్రారంభమైన ద్యుతి నేషనల్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఫెస్టివల్

**వివిధ రాష్ట్రాల విద్యార్థులతో కళా వైభవం**

**ముఖ్య అతిథిగా దర్శకుడు బుచ్చిబాబు సానా**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ), గండిపేటలో రెండు రోజుల ద్యుతి--నేషనల్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఫెస్టివల్--2026 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. సెప్టెంబర్ 18, 19 తేదీల్లో సీబీఐటీ క్రికెట్ గ్రౌండ్‌లోని ద్యూథి మెయిన్ స్టేజ్‌తో పాటు క్యాంపస్‌లోని వివిధ వేదికలపై ఈ కళోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికితీయడంతో పాటు నృత్యం, సంగీతం తదితర ప్రదర్శన కళలను ఒకే వేదికపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తొలిరోజు కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో ఫెస్టివల్‌కు జాతీయ స్థాయి, బహుళ సాంస్కృతిక శోభ సంతరించుకుంది. ఉదయం 9.30 గంటలకు మెయిన్ స్టేజ్‌పై ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. అనంతరం అంగికం--జూనియర్, అంగికం--సీనియర్ కేటగిరీలతో పాటు మ్యూజిక్ వర్క్‌షాప్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు సినీ దర్శకుడు, స్క్రీన్‌రైటర్ బుచ్చిబాబు సానా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో ముచ్చటించారు. సినీ పరిశ్రమలో తన అనుభవాలను పంచుకున్న ఆయన.. విద్యార్థులు తమ సృజనాత్మక ఆసక్తులను అంకితభావంతో, ఆత్మవిశ్వాసంతో కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు సానాను సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, టాగోర్ నేషనల్ ఫెలోషిప్ హోల్డర్ గురు వేదాంతం రాధేశ్యామ్, సీ6 హైదరాబాద్‌కు చెందిన ప్రోగ్రెసివ్ మెటల్ బ్యాండ్ లీడ్ గిటారిస్ట్ చిరాగ్ సామ్తానీ, దూరదర్శన్ 'ఏ' గ్రేడ్ ఆర్టిస్ట్, కూచిపూడి గురువు వినీలా రావు వుడ్డిసెట్టి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సీబీఐటీ ప్రిన్సిపాల్, ద్యూథి--2026 ప్యాట్రన్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు, అడ్వైజర్ ప్రొఫెసర్ పి. శ్రీనివాస శర్మ, కల్చరల్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కె. జగన్నాధరావు, ద్యూథి--2026 కన్వీనర్ ప్రొఫెసర్ బి. శ్రీనివాసరెడ్డి, కో-కన్వీనర్లు, అధ్యాపకులు, విద్యార్థి కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

**రెండో రోజు మరిన్ని కార్యక్రమాలు**

సెప్టెంబర్ 19న రెండో రోజు కార్యక్రమాల్లో వేని, విడి, విచీ, డ్యాన్స్ వర్క్‌షాప్, మ్యూజికల్ ఈవెనింగ్ తదితర కార్యక్రమాలను మెయిన్ స్టేజ్, ఏరోబిక్స్ రూమ్‌లో నిర్వహించనున్నారు. యువతలోని సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించడంతో పాటు వివిధ రాష్ట్రాల కళా సంస్కృతులను పరిచయం చేసే వేదికగా 'ద్యుతి--2026' నిలుస్తోంది. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడంతో పాటు ప్రముఖ కళాకారులు, సినీ రంగ ప్రముఖులతో మమేకమయ్యే అవకాశం ఈ ఫెస్టివల్ ద్వారా లభిస్తోంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శనివారం 19-9-2026

# క్షయ రహిత సమాజమే లక్ష్యం

### డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్

### చెన్నూర్ యూపీహెచ్‌సీలో 30 మంది బాధితులకు పోషకాహార కిట్ల పంపిణీ



**మంచిర్యాల సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్):** 2030 నాటికి క్షయ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. చెన్నూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 'ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 30 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో టీబీ బాధితులను ముందస్తుగా గుర్తించి, సత్వర వైద్య చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. బాధితుల వివరాలను పక్కాగా 'నిక్షయ్ పోర్టల్'లో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 'నిక్షయ్ పోషణ్ యోజన' కింద క్రమం తప్పకుండా మందులు వాడే బాధితులకు ప్రభుత్వం నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. దాతల సహకారంతో అందిస్తున్న ఈ పోషకాహార కిట్లు రోగుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచి, త్వరగా కోలుకోవడానికి దోహదపడతాయన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా క్షయ బాధితులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు శాంతారాణి, చంద్రకళ జగదీష్, దాతలు స్వయంగా పాల్గొని బాధితులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ యూపీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కృష్ణతేజ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, క్షయ నివారణ కోఆర్డినేటర్ సురేందర్ బాపు, వైద్య బృందం సభ్యులు అల్లాడి శ్రీనివాస్, నామ్‌దేవ్, పుట్ట సత్తయ్య, ధూప్‌సింగ్, వెంకటసాయి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గండిపేట మండలంలో ఘనంగా 70వ ఎస్జీఎఫ్ టోర్నమెంట్స్--కం--సెలెక్షన్స్

### 700 మంది విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడం..

### కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్‌లో ప్రతిభ చాటిన క్రీడాకారులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గండిపేట మండలంలో 70వ ఎస్జీఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్స్--కం--సెలెక్షన్స్‌ను సెప్టెంబర్ 17, 18 తేదీల్లో కిస్మత్పూర్‌లోని సరస్వతి విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, కేజీబీవీ, గురుకుల పాఠశాలలకు చెందిన సుమారు 700 మంది విద్యార్థులు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గండిపేట మండల ఎంఈఓ వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల సమగ్ర వికాసంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా గండిపేట మండల ఎస్జీఎఫ్ ఇన్‌చార్జ్, జెడ్.పి.హెచ్.ఎస్. నార్సింగి ఫిజికల్ డైరెక్టర్ ఎస్. జ్యోత్స్న మాట్లాడుతూ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సరస్వతి విద్యారణ్య ఆవాస విద్యాలయం యాజమాన్యానికి, మండలంలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన వసతులు కల్పించడం, పోటీలను సజావుగా నిర్వహించడం, విద్యార్థులను ప్రోత్సహించడంలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో విలువైనదని ఆమె పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తదుపరి స్థాయి పోటీల్లోనూ మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## మణికొండ శివపురి కాలనీలో ఘనంగా వినాయక పూజలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శివపురి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెక్నాంపూర్ డివిజన్ అధ్యక్షులు జితేందర్ మెరుగు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు సావిత్రి, సీనియర్ నాయకులు ముత్యాలు, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ కుమార్, అశోక్, రాజ్‌నాథ్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## రాపల్లెలో ఘనంగా పోషణ మాసం వేడుకలు...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లిమండలంలోని రాపల్లె అంగన్వాడీ కేంద్రంలో సీడీపీవో వీరలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ.. తల్లులు రక్తహీనత బారిన పడకుండా చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు బాలమృతం పట్టించాలని, ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర సుధారాణి, ఉప సర్పంచ్ నల్ల పృథ్వీరాజ్, సూపర్వైజర్ జ్యోతి, టీచర్లు విజయ, వనిత, ఆయా అంజమ్మ, ఏఎన్ఎం పుష్ప, ఆశా కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది, తల్లులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## పెద్దల వ్యాక్సినేషన్‌పై దృష్టి పెట్టాలి.. ప్రత్యేక డ్రైవ్‌లు అవసరం

### అడల్ట్ వ్యాక్సినేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** టీకాలు చిన్నారులతోనే ఆగిపోవద్దని.. పెద్దలకు కూడా వయసు, ఆరోగ్య పరిస్థితులు, ఇన్ఫెక్షన్ల ముప్పును బట్టి వ్యాక్సినేషన్ అవసరమని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. పెద్దల్లో వ్యాక్సినేషన్‌పై అవగాహన పెంచేందుకు మెడికవర్ హాస్పిటల్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. వృద్ధులు, మధుమేహం, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిలో కొన్ని ఇన్ఫెక్షన్లు తీవ్రంగా మారే అవకాశం ఉన్నందున, అవసరమైన వారికి ముందస్తు వ్యాక్సినేషన్‌పై దృష్టి పెట్టాలని వైద్యులు సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డా. ఉమేష్ వర్మ మాట్లాడుతూ టీకాలు చిన్ననాటితోనే పూర్తవుతాయని చాలామంది భావిస్తున్నారు. కానీ వయసు పెరిగే కొద్దీ కొన్ని ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది. ముఖ్యంగా వృద్ధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు ఇన్ఫ్లుయెంజా, న్యూమోకోకల్ వంటి ఇన్ఫెక్షన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు అవసరమైన వ్యాక్సిన్లు తీసుకోవడం ముందస్తు రక్షణలో భాగం అని అన్నారు. సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్స్ డా. రాహుల్ గాంధీ, డా. జగదీష్ మాట్లాడుతూ ప్రతి పెద్దవారికి ఒకే వ్యాక్సినేషన్ షెడ్యూల్ ఉండదు. వయసు, గతంలో తీసుకున్న టీకాలు, ఆరోగ్య పరిస్థితులు, దీర్ఘకాలిక వ్యాధులు, వృత్తి, ప్రయాణాలు, రోగనిరోధక శక్తి వంటి అంశాలను బట్టి వ్యాక్సినేషన్‌ను నిర్ణయించాలి అని తెలిపారు. సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్స్ డా. అనుషా బండారు, డా. నిహారిక మాట్లాడుతూ అడల్ట్ వ్యాక్సినేషన్‌పై అవగాహనను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రులు, వైద్య సంస్థలతో పాటు ప్రభుత్వ స్థాయిలో కూడా ప్రత్యేక అడల్ట్ వ్యాక్సినేషన్ డ్రైవ్‌లు, ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే అధిక ముప్పు ఉన్న వర్గాలకు వ్యాక్సినేషన్‌ను మరింత చేరువ చేయవచ్చు అని అన్నారు. పల్మనాలజిస్ట్ డా. యశస్విని మాట్లాడుతూ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారిలో తీవ్రంగా మారవచ్చు. ఇన్ఫెక్షన్ వచ్చిన తర్వాత చికిత్స కంటే, సాధ్యమైన చోట ముందుగానే నివారణకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం అని అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో అడల్ట్ వ్యాక్సినేషన్ సేవల్లో ఇన్ఫ్లుయెంజా, న్యూమోకోకల్, హెర్పిస్ జోస్టర్ (షింగిల్స్), హెపటైటిస్-బి వంటి వ్యాక్సిన్లు వైద్యుల సూచన మేరకు అందుబాటులో ఉంటాయి. వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న వారు, ఆరోగ్య సిబ్బంది, ఇతర అధిక ముప్పు ఉన్న పెద్దలు తమకు అవసరమైన వ్యాక్సిన్లపై వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచించారు. చిన్నారుల టీకాలతో పాటు పెద్దల వ్యాక్సినేషన్‌ను కూడా ప్రజారోగ్య కార్యక్రమాల్లో మరింత ప్రాధాన్యతతో చూడాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్న.

## బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా.. జియాగూడ నుంచి శంషాబాద్‌కు తీన్మార్ మల్లన్న పాదయాత్ర

### రెండో రోజుకు చేరిన బీసీ రాజ్యాధికార యాత్ర..

### జియాగూడ, ఆరాంఘర్, గగన్‌పహాడ్ మీదుగా శంషాబాద్‌కు చేరుకున్న యాత్ర



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, రాజ్యాధికార లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర రెండో రోజు కొనసాగింది. శుక్రవారం జియాగూడ నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఆరాంఘర్, గగన్‌పహాడ్ మీదుగా శంషాబాద్ వరకు సాగింది. యాత్రలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. మల్లన్నతో కలిసి అడుగులు వేస్తూ మద్దతు తెలిపారు. మార్గమధ్యంలో చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలను కలుసుకున్న మల్లన్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై వారితో మాట్లాడారు. పాదయాత్ర సందర్భంగా కొంతమంది జీహెచ్ఎంసీ కార్మికులు మల్లన్నను కలిసి తమ సమస్యలను వివరించారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల వ్యవస్థలో పనిచేస్తున్న తమకు వేతనాలు, ఉద్యోగ భద్రత తదితర అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. తమను రెగ్యులర్ చేయాలని కోరారు. కార్మికుల సమస్యలను విన్న మల్లన్న వారి తరఫున పోరాడతానని హామీ ఇచ్చారు. ఔట్‌సోర్సింగ్ విధానంపై తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. జీహెచ్ఎంసీలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా నియమించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు 2026లోని పలు జీహెచ్ఎంసీ టెండర్ వివరాలు చూపిస్తున్నాయి. ఉదాహరణకు టార్నాక సర్కిల్‌లో 15 మంది, అంబర్‌పేట సర్కిల్‌లో 34 మంది శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా నియమించేందుకు టెండర్లు జారీ అయ్యాయి.

**మూడో రోజు నందిగామ వైపు..**

యాత్ర మూడో రోజు శనివారం ఉదయం 8 గంటలకు శంషాబాద్ నుంచి ప్రారంభం కానుంది. పాలమాకుల, తిమ్మాపూర్ మీదుగా కొనసాగుతూ కొత్తూరు, నందిగామ మండలాల ప్రధాన కూడళ్లలో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించనున్నారు. అనంతరం శనివారం రాత్రి నందిగామలో మల్లన్న బస చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా యాత్ర కొనసాగుతున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు తెలిపారు.





## నార్సింగ్ మున్సిపల్ కార్యాలయం తరలించవద్దు

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కే. కార్తీక్ రెడ్డికి బీఆర్ఎస్ నేతల వినతి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగ్‌లోని మున్సిపల్ కార్యాలయాన్ని తరలించే ప్రయత్నాలను నిలిపివేయాలని కోరుతూ నార్సింగ్ సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ కే. కార్తీక్ రెడ్డిని కూడా కలిసి నార్సింగ్ మున్సిపల్, సర్కిల్ కార్యాలయాలను తరలించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కే. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నార్సింగ్ సర్కిల్ కార్యాలయాన్ని తరలిస్తే సర్కిల్ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. గతంలో మణికొండలో ఉన్న కార్యాలయాన్ని నార్సింగ్‌కు తీసుకువచ్చామని, ఇప్పుడు తిరిగి మణికొండకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మణికొండకు కార్యాలయం తరలిస్తే జొన్నవాడ, మీర్జాగూడ, ఖానాపూర్ తదితర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. ముఖ్యంగా ఆయా ప్రాంతాల నుంచి మణికొండకు వెళ్లేందుకు సరైన బస్సు సౌకర్యం కూడా లేదని, ప్రజలు కార్యాలయ సేవల కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నార్సింగ్‌లోనే మున్సిపల్, సర్కిల్ కార్యాలయాలను కొనసాగించాలని కోరారు. కే. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ ముక్తార్, గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, కిషన్, మహేందర్, మైపాల్, చిరంజీవి ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, సంతోష్ తదితర నాయకులు పాల్గొని వినతిపత్రం అందజేశారు.

## 100 అడుగుల రోడ్డు అవసరమే.. 74 కుటుంబాలకు న్యాయం చేసిన తర్వాతే నిర్మాణం జరగాలి

### పదేళ్లు అధికారంలో ఉండి రోడ్డు వేయని బీఆర్ఎస్‌కు ఇప్పుడు ధర్నాలు ఎందుకు?

### నీరుడు పవన్ సాయి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బండ్లగూడ చౌరస్తా నుంచి కిస్మత్‌పూర్ దర్గా మీదుగా ఓఆర్ఆర్ వరకు 100 అడుగుల రోడ్డు నిర్మాణం ప్రాంత అభివృద్ధి, ప్రజా రవాణా అవసరాల దృష్ట్యా ముఖ్యమైనదని నీరుడు పవన్ సాయి అన్నారు. అయితే రోడ్డు నిర్మాణం వల్ల ప్రభావితమయ్యే 74 కుటుంబాలకు ముందుగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 100 అడుగుల రోడ్డు కోసం 74 ఇళ్లను తొలగించాల్సి వస్తే, ఆయా కుటుంబాల పునరావాసం, న్యాయమైన పరిహారం వంటి అంశాలపై స్పష్టత ఇవ్వాలని పవన్ సాయి అన్నారు. అభివృద్ధి కోసం రహదారి అవసరమే అయినప్పటికీ, దాని కోసం స్థానిక కుటుంబాలు నష్టపోయే పరిస్థితి ఉండకూడదని పేర్కొన్నారు. మరోవైపు, పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు అప్పట్లో ఈ రహదారి సమస్యను ఎందుకు పరిష్కరించలేదని పవన్ సాయి ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోకుండా.. ఇప్పుడు ప్రభుత్వం మారిన తర్వాత అదే అంశంపై ధర్నాలు చేయడం ఏంటి? అని నిలదీశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభావిత కుటుంబాల ప్రయోజనాలను పరిరక్షించే విధంగా నిర్ణయం తీసుకోవాలని నీరుడు పవన్ సాయి కోరారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.